ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

ఆదివారం 15, మార్చి 2026 16 పేజీలు





2లో

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

## కాలుష్య కోరల్లో భద్రాద్రి

- గోదావరి ఒడ్డున చెత్త అగ్నికుండం
- విషపూరిత పొగలో ఊపిరాడని భద్రాచలం
- డంప్ యార్డు ఉందా.. లేక నిర్లక్ష్యపు రాజ్యమేనా?
- ప్రజల ఆరోగ్యం పణంగా పెట్టి చెత్త దహనం
- కోట్ల డంప్ యార్డు ఖాళీ.. నది ఒడ్డున మంటలు
- ప్లాస్టిక్ పొగలో పుణ్యక్షేత్రం
- ప్రజలు ఆర్తనాదం.. అధికారులకు వినిపించడంలేదా?
- భక్తులకు విషపూరిత స్వాగతమా?
- ప్రజాప్రతినిధుల మౌనం వెనుక మర్మమేమిటి?
- గోదావరి తీరంలో ఆగని చెత్త దహనం



2లో

భద్రాచలం ప్రభాతవార్త : పుణ్యక్షేత్రంగా, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పట్టణం ప్రస్తుతం చెత్త దహనం సమస్యతో ఊపిరాడని పరిస్థితిని ఎదుర్కొంటోంది. గోదావరి నది తీరాన్ని డంప్ యార్డుగా మార్చి అక్కడే చెత్తను నిరంతరం కాల్చడం వల్ల పట్టణ ప్రజలు విషపూరిత పొగ మధ్య జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని చప్టా దిగువ వీధి, రాజా వీధి, బ్రాహ్మణ బజార్, ముదిరాజ్ బజార్, శాంతినగర్, కునవరం రోడ్డు ప్రాంతాలు చెత్త దహనం వల్ల వెలువడుతున్న దట్టమైన పొగతో కమ్ముకుపోతున్నాయి.

# సరే..మీ కొడుకుని చంపేసుకోండి !

### తల్లితండ్రుల విజ్ఞప్తిని అంగీకరించిన సుప్రీంకోర్టు



- "పాసివ్ ఇతోనేషియా" ప్రక్రియ ద్వారా స్వచ్ఛంద మరణం
- గడచిన 13 ఏళ్ళుగా జీవచ్ఛవంలా హరీశ్‌రాణా
- ఆ నరకాన్ని చూడలేక అల్లాడిపోయిన కుటుంబానికి ఊరట
- దేశ చరిత్రలోనే విషాద సన్నివేశం.. తీర్పు సందర్భంగా న్యాయమూర్తుల కంట తడి

2లో

అశ్వారావుపేట ప్రభాతవార్త నాల్గో అంతస్థునుంచి ప్రమాదవశాత్తూ కిందపడి జీవచ్ఛవంలా ఏదో పేరుకి మాత్రమే బతికుండి.. నరకయాతన పడుతున్న తమ కన్నకొడుకిని స్వచ్ఛందంగా చంపేసుకునేందుకు బాధిత తలిదండ్రులు పెట్టుకున్న ఓ పిటిషన్ని భారత అత్యున్నత న్యాయస్థానం ఆమో దించింది. "సరే మీ బిడ్డని చంపేసుకోండి" అంటూ ద్విసభ్య ధర్మాసనం ఇటీవలే ఇచ్చిన ఆ తీర్పు ప్రపంచవ్యాప్త సంచలనమైంది. ప్రతీ కుటుంబాన్నీ బాధపెట్టే ఈ సంఘటనకు సంబంధించిన నేపధ్యమిలా ఉన్నది.

## కమ్యూనిస్టులతోనే మెరుగైన రాజకీయాలు

### ప్రజాప్రతినిధులు సుపరిపాలన దిశగా అడుగులేయాలి ప్రొఫెసర్ నాగేశ్వర్




2లో

పాల్వంచ టౌన్, ప్రభాతవార్త: కమ్యూనిస్టులతో మెరుగైన రాజకీ యాలు ప్రజలకు అందుతాయని, నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సుపరిపాలన దిశగా అడుగులేయాలని ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. పాల్వంచ సుగుణ గార్డెన్స్ జరుగుతున్న సిపిఐ తరుపున నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతుల్లో భాగంగా రెండో రోజు శనివారం హాజరైన ఆయన ప్రజా ప్రతినిధులుగా కమ్యూ నిస్టుల పాత్ర అనే అంశంపై మాట్లాడారు.

# కాలుష్య కోరల్లో భద్రాద్రి

రామా మా ప్రాణాలకు దిక్కెవరు అంటున్న ప్రజలు

గోదావరి ఒడ్డున చెత్త అగ్నికుండం

విషపూరిత పొగలో ఊపిరాడని భద్రాచలం

డంప్ యార్డు ఉందా.. లేక నిర్లక్ష్యపు రాజ్యమేనా?

ప్రజల ఆరోగ్యం పణంగా పెట్టిన చెత్త దహనం

కోట్ల డంప్ యార్డు ఖాళీ.. నది ఒడ్డున మంటలు

ప్లాస్టిక్ పొగలో పుణ్యక్షేత్రం

ప్రజలు ఆర్తనాదం.. అధికారులకు వినిపించడంలేదా?

భక్తులకు విషపూరిత స్వాగతమా?

ప్రజాప్రతినిధుల మౌనం వెనుక మర్మమేమిటి?

గోదావరి తీరంలో ఆగని చెత్త దహనం

**భద్రాచలం ప్రభాతవార్త :** పుణ్యక్షేత్రంగా, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పట్టణం ప్రస్తుతం చెత్త దహనం సమస్యతో ఊపిరాడని పరిస్థితిని ఎదుర్కొంటోంది. గోదావరి నది తీరాన్ని డంప్ యార్డుగా మార్చి అక్కడే చెత్తను నిరంతరం కాల్చడం వల్ల పట్టణ ప్రజలు విషపూరిత పొగ మధ్య జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని చప్టా దిగువ వీధి, రాజా వీధి, బ్రాహ్మణ బజార్, ముదిరాజ్ బజార్, షిపి నగర్, కునవరం రోడ్డు ప్రాంతాలు చెత్త దహనం వల్ల వెలువడుతున్న దట్టమైన పొగతో కమ్ముకుపోతున్నాయి. స్థానికుల ప్రకారం ఈ పొగ ఆలయ పరిసరాల వరకు వ్యాపిస్తోందని చెబుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది నిర్వాకం పట్టణంలో సేకరించిన చెత్తను గ్రామపంచాయతీ సిబ్బంది గోదావరి తీరానికి తరలించి అక్కడే కాల్చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చెత్త దహనం జరుగుతుండటంతో ప్రజలు తప్పనిసరిగా ఆ విషపూరిత పొగను పీల్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఇటి ప్రజా ప్రతినిధులకు ఒకటి ఉన్నతాధికారులకు ప్రజలు గోస ఎంత వినిపించినా చెవికెక్కడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు పొల్యూషన్ అధికారులు వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించిన పంచాయతీ సిబ్బంది పనితీరులో ఎటువంటి మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది.

### ఆరోగ్య సమస్యలతో ప్రజలు సతమతం

చెత్తలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండటంతో దహనం సమయంలో వచ్చే పొగ వల్ల కళ్ల మండటం, తీవ్రమైన దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో కూడా పొగ వ్యాపించడం వల్ల చాలామంది నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ భద్రాచలం పట్టణంలో శ్వాస సంబంధిత వ్యాధులతో అనేకమంది ప్రజలు ఆస్పత్రి తిరుగుతున్నారు.

### కోట్లతో నిర్మించిన డంప్ యార్డు ఎందుకు ఖాళీ?

పట్టణ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించేందుకు 2022లో మనుబోతుల చెరువు వద్ద కోట్ల రూపాయల వ్యయంతో డంపింగ్ యార్డు, డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ (DRCC) ఏర్పాటు చేశారు. కానీ ఆ సదుపాయా లను పూర్తిస్థాయిలో వినియో గంలోకి తీసుకురాకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని బయట పెడుతోంది. ఒకవైపు కోట్ల రూపాయలతో నిర్మించిన డంప్ యార్డు ఖాళీగా ఉండగా, మరోవైపు గోదావరి తీరంలో చెత్తను కాల్చడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

### ప్రజాప్రతినిధుల మౌనం.. ఎందుకు?

పట్టణంలో ఉన్న ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యపై ఇప్పటివరకు గట్టిగా స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే సమస్య కొనసాగుతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు అంటున్నారు. ప్రత్యేక అధికారుల పాలన పోయి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల పాలన వచ్చినప్పటికీ నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ వార్డు సభ్యులు స్థానిక సమస్యలపై దృష్టికి కేంద్రీకరించకపోవడం ఎప్పటినుంచో ఎదుర్కొంటున్న దంపియార్డు సమస్యపై నోరు మెదపకపోవడంపై ఆంతర్యం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### శ్రీరామనవమి ముందు ఇదే పరిస్థితి?

త్వరలో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా లక్షలాది భక్తులు భద్రాచలానికి వచ్చే అవకాశం ఉంది. అలాంటి సమయంలో గోదావరి తీరంలో చెత్త దహనం కొనసాగితే భక్తులకు కూడా తీవ్ర అసౌకర్యం కలగవచ్చని స్థానికులు హెచ్చరిస్తున్నారు. తక్షణమే గౌతమీనది తీరవేమడ వ్యర్థాలను దహనం చేయడం ఆపాలని పుణ్యక్షేత్రానికి విచ్చేసే భక్తులకు పట్టణంలో ఆధ్యాత్మికత కలిసేలాలి కానీ విషపూరిత వాయువులతో స్వాగతం పలకటం ఏమిటని పంచాయతీ అధికారులపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### వెంటనే చర్యలు తీసుకోవాలి

గోదావరి తీరంలో చెత్త దహనాన్ని తక్షణమే నిలిపివేసి, మనుబోతుల చెరువు వద్ద ఏర్పాటు చేసిన డంప్ యార్డును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి సమస్యపై స్థానిక సబ్ కలెక్టర్ పిఓ ఐటిడిఏ జిల్లా కలెక్టర్ దృష్టి కేంద్రీకరించి వాయు యొక్క విషయం నుండి ఇటు రామభక్తులను అటు ప్రజలను కాపాడాలని కోరుచున్నారు.

# సరే..మీ కొడుకుని చంపేసుకోండి !

తలితండ్రుల విజ్ఞప్తిని అంగీకరించిన సుప్రీంకోర్ట్

"పాసివ్ ఇతోనేషియా" ప్రక్రియ ద్వారా స్వచ్ఛంద మరణం

గడచిన **13** ఏళ్ళుగా జీవచ్ఛవంలా హరీష్‌రాణా

ఆ నరకాన్ని చూడలేక అల్లాడిపోయిన కుటుంబానికి ఊరట

దేశ చరిత్రలోనే విషాద సన్నివేశం

తీర్పు సందర్భంగా న్యాయమూర్తుల కంట తడి

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** నాల్గో అంతస్థునుంచి ప్రమాదవశాత్తూ కిందపడి జీవచ్ఛవంలా ఏదో పేరుకి మాత్రమే బతికుండి.. నరకయాతన పడుతున్న తమ కన్నకొడుకిని స్వచ్ఛందంగా చంపేసుకునేందుకు బాధిత తలిదండ్రులు పెట్టుకున్న ఓ పిటిషన్ని భారత అత్యున్నత న్యాయస్థానం ఆమోదించింది. "సరే మీ బిడ్డని చంపేసుకోండి" అంటూ ద్విసభ్య ధర్మాసనం ఇటీవలే ఇచ్చిన ఆ తీర్పు ప్రపంచవ్యాప్త సంచలనమైంది. ప్రతీ కుటుంబాన్నీ బాధపెట్టే ఈ సంఘటనకు సంబంధించిన నేపథ్యమిలా ఉన్నది.

### పాసివ్ ఇతొనేషియాతో కారుణ్యమరణం

హరీష్‌రాణా అనే 19 ఏళ్ళ యువకుడు చండీఘర్‌లోఁని తన హాస్టల్ భవనం 4వ అంతస్థునుంచి 13 ఏళ్ళ క్రితం కిందపడగా బ్రెయిన్‌డెడ్ అయింది. ఈ 13 ఏళ్లపాటు జీవచ్ఛవంలా పేరుకుమాత్రమే బతికున్నాడు. ఇప్పుడతని వయస్సు 32 సంవత్సరాలు. ఈరోజు దాకా రాణాకు వైద్యులు పైపుల ద్వారా కృత్రిమ శ్వాస ద్రవ పదార్థాలను మాత్రమే అందిస్తూ ఊపిరిని అలా నిలబెట్టి ఉంచారు. ఈ హృదయవిదారక సన్నివేశాన్ని చూడలేని తలితండ్రులూ రోజూ ఏడ్వడం తప్ప ఏమీ చేయలేని దుస్థితి. దీంతో వీరు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. తమ కుమారునికి "కారుణ్యమరణం" ప్రసాదించమని. సుదీర్ఘ వాదోపవాదాలు విన్న జస్టిస్ జెబి పరీద్‌వాలా, జస్టిస్ కెవి విశ్వనాథన్‌ల ద్విసభ్య ధర్మాసనం ఈమధ్యనే తీర్పు చెప్పింది. పాసివ్‌ఇతొనేషియా ప్రక్రియ ద్వారా కృత్రిమ శ్వాస అలానే ఆర్టిఫిషియల్ న్యూట్రిషన్ సప్లయ్‌ని ఆపేసి స్వచ్ఛంద మరణం అమలుచేసుకోవచ్చని వారు తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు గౌరవ న్యాయమూర్తులు కంట తడి పెట్టుకున్నట్లు ప్రముఖ జాతీయ వార్తా పత్రికలు రిపోర్ట్ చేశాయి. పాసివ్ ఇతొనేషియా అంటే వైద్య పరిభాషలో మనిషి కేవలం బయొలాజిల్ లివింగ్ గా ఉండి.,ఎటువంటి ఇతర స్పందనలు లేకుండా జీవచ్ఛవంలా ఉంటే.,తను కేవలం వైద్యులు అందించే కృత్రిమ శ్వాస, కృత్రిమ ఆహారం ద్వారా మాత్రమే బతికున్నట్లుగా చెప్పబడుతుంటే ఇటువంటి సందర్భాల్లో వైద్యుల పర్యవేక్షణలో ఈ రెంటినీ విత్‌డ్రా చేసి ఆ శరీరానికి మరణాన్ని సమకూర్చి పుణ్యం కట్టుకోవడమన్నమాట. ఇదే పద్ధతిలో హరీష్‌కి ఈలోకం నుంచి విముక్తి కలిగించమని న్యాయస్థానం ఆదేశించింది. నిజానికి 2018 సంవత్సరంలోనే పార్లమెంట్ చేసిన ప్రతిపాదనలకు ఇది అమలు అన్నమాట.

### పిటిషన్ ఎందుకు వేయాల్సి వచ్చింది

ఇలాంటి ఎన్నో సందర్భాల్లో తలితండ్రులు వైద్యులు కలిసి ఓ మాట అనుకుని ట్రీట్‌మెంట్ విత్‌డ్రా చేసి, సింపుల్‌గా ప్రాణాలు తీసేయడం చూస్తుంటాం కదా..ఆ మాత్రం దానికి కోర్టు అనుమతి దేనికీ అనే సందేహాలు మనందరికీ కలుగుతాయి. దానికీ కారణముంది. ఎవరూ తమ పిల్లల ప్రాణాలు తీసేయమని వైద్యులను కోరరు. అంతేకాదు ఏమో..ఏదైనా అద్భుతం జరిగి ప్రాణం లేచివస్తుందేమో అనే దింపుడు కళ్ళం ఆశ మనిషికి సర్వసాధారణం. పైగా మన భారతీయ సంస్కృతిలో ఇలాంటి నమ్మకాలు ఉంటాయి. ఐతే హరీష్‌రాణా విషయంలో వాళ్ల తలితండ్రులు ఆలోచించింది ఒక్కటే. ఈ దేశ చట్టాలను గౌరవించాలని, తమంతట తాముగా ఓ జీవిని చంపేయండని కోరే హక్కు తమకు లేదని, అందువల్ల ఉన్న హృదయవిదారక విషయాన్ని న్యాయస్థానం ముందుంచి చట్టం అనుమతితోనే ముందుకు వెళ్ళాలని అనుకున్నారు. అందుకనే కోర్టు తీర్పుద్వారా తమ బిడ్డని చేజేతులా చంపేసుకోవడానికి పిటిషన్ వేశారు. నిజంగా ఎంత బాధాకరం. పగవాళ్ళకి కూడా ఇలాంటి పరిస్థితి రాకూడదు కదా.



# భద్రాద్రి సీతారాముల కళ్యాణానికి రండి

-ఉపముఖ్యమంత్రి, మంత్రులకు ఆహ్వానం

-ఆహ్వానపత్రం అందజేసిన దేవస్థానం ఈవో



**భద్రాచలం, ప్రభాతవార్త :** ఈ నెల 27,28వ తేదీలలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీతారాముల పరిణయం, రామయ్య పట్టాభిషేక మహోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్‌లకు ఆహ్వానం అందింది. శనివారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు హైద్రాబాద్‌లోని వారి అధికారిక కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రాలు అందజేశారు. ముందుగా శ్రీస్వామి వారి పట్టువస్త్రాలతో సన్మానించి, మహాలడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అర్చకస్వాములు వేదాశీర్వచనాలు అందజేశారు. తప్పకుండా కళ్యాణానికి హాజరు అవుతామని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తెలియజేశారు.

# కమ్యూనిస్టులతోనే మెరుగైన రాజకీయాలు

ప్రజాప్రతినిధులు సుపరిపాలన దిశగా

అడుగులేయాలి ప్రొఫెసర్ నాగేశ్వర్

**పాల్వంచ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త:** కమ్యూనిస్టులతో మెరుగైన రాజకీయాలు ప్రజలకు అందుతాయని, నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సుపరిపాలన దిశగా అడుగులేయాలని ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. పాల్వంచ సుగుణ గార్డెన్స్ జరుగుతున్న సిపిఐ తరుపున నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతుల్లో భాగంగా రెండో రోజు శనివారం హాజరైన ఆయన ప్రజా ప్రతినిధులుగా కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటువడాలని, అప్పుడే వారికి ప్రజల నుండి ఆదరణ అందుతుందన్నారు. యుపిఏ 1 ప్రభుత్వంలో కమ్యూనిస్టులు కలిసి ఉన్నప్పుడు ఉపాధిహామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీహక్కుల చట్టం వంటి ప్రజా ప్రయోజన చట్టాలు అమల్లోకి వచ్చాయని, యుపిఏ 2 ప్రభుత్వం నుండి కమ్యూనిస్టులు వై దొలగినప్పుడు అన్నీ కుంభకోణాలో చోటు చేసుకున్నాయని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందాలంటే కమ్యూనిస్టుల పాత్ర ఎంతో అవసరమని గుర్తు చేశారు. కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ పేదల పక్షన నిలుస్తూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరతరం కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో మౌళిక సదుపాయాలకల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల నిర్మాణం, వైద్య,వైద్య సదుపాయాలు వంటి అంశాలపై కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిజమైన అర్హులకు చేరేలా పర్యవేక్షించడం, అవినీతి, అక్రమాలను అరికట్టేందుకు కృషి చేయడం కూడా బాధ్యతే అన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం అవసరమైనప్పుడు ముక్కుసూటిగా వ్యవహరించడం చేయాలన్నారు. ప్రజలతో నిరంతరం కలిసి మెలిసి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి కృషి చేయడం ద్వారానే ప్రజా ప్రతినిధుల పాత్ర సార్థకం అవుతుందని, కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులకు ఇది మరీ ముఖ్యమన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పనిచేయాలని, చేస్తున్నారని నాగేశ్వరర్ స్పష్టం చేశారు. ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు మేలు చేసే దిశగా ముందుకు సాగుతూ కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉండాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, సర్పంచ్ సృజన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, బేజవాడ వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, కర్రి బిక్షపతి, అజయ్ సారధి, మూడ్ గణేష్లు పాల్గొనగా మునిగడప పద్మ, ఉమా వాసిరెడ్డి మురళీ స్టీరింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

**అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు**

*అశ్వారావుపేట రూరల్, మార్చి 14 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో 10వ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు తెలుగు పరీక్షకు మొత్తం 651 మంది



విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజరు కాగా 649 మంది పరీక్షలకు హాజరు అయ్యాయి. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్‌లు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. ముందస్తుగానే జిరాక్స్ సెంటర్‌లను మూసివేయించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఎసఐ యయాతి రాజు కేంద్రాలను పర్యవేక్షి ంచారు.

దమ్మపేటలో.....

శనివారం 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తెలుగు పరీక్షకు 814 మంది విద్యార్థులకు గాను 812 మంది విద్యార్థులు హాజరై పరీక్ష వ్రాశారు. మండలంలోని దమ్మపేట హైస్కూల్, ఎజిహెచఎస్ గొల్లగూడెం వద్ద కేంద్రాలు జరగ్గా ఫ్లయింగ్ స్క్వాడ్ నీరజ కేంద్రాలను పరిశీలించారు. ఎంఇఓ జగపతి ఆధ్వర్యంలో కేంద్రాలను తనిఖీ చేసిన ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

# గ్రామపంచాయితీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

*తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త*

గ్రామపంచాయితీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని పినపాక గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామపంచాయితీ



సర్పంచ్‌లు చేసిన పనికి డబ్బులివ్వకుండా పంచాయితీలను అప్పుల ఊబిలోకి నెట్టారని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్పంచ్‌లకు ఎన్నికలు నిర్వహించి, నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా పినపాకలో చేపట్టిన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. సర్పంచ్ గుర్రం శ్రీను ప్రణాళికాబద్దంగా పంచాయితీ అభివృద్ధికి నిధులు సేకరించడంలో విజయవంతమవుతున్నారని అవకాశాలను బట్టి నిధులు సమీకరించుకోవడం అభినందనీయం అని కొనియాడుతూ తమను పట్టుబట్టి రోడ్ల అభివృద్ధికి నిధులు సమకూర్చుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి ఇంటికి వెళ్ళి అప్యాయంగా ఎత్తుకుని ఎమ్మెల్యే ఆశీస్సులందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ.శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, కల్లూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాగం నీరజా చౌదరి, నాయకులు కాపా సుధాకర్, గుర్రం నాగేశ్వరరావు, దుండేటి వీరారెడ్డి, గుజ్జర్లపూడి చింటు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలీస్టు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన జర్నలీస్టు అద్దంకి సురేష్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాగమయి పరామర్శించారు. ఈ సందర్భంగా సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం సురేష్ మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులనఉ అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.



# వలస జీవాలపై కరెంటు కాటు..

**విద్యుత్ షాక్‌తో 15 గొర్రెలు మృతి..**

*కొణిజర్ల మార్చి 14 ప్రభాత వార్త :*

బ్రతుకు జీవుడా అంటూ పొట్ట చేతబట్టుకొని గొర్రెలు మేపుకొని కాలం వెల్లబుచ్చుకుందామని, జిల్లాలు దాటి మరీ వచ్చిన గొర్రెల కాపరుల కష్టంపై కరెంటు కాటువేయాడంతో విద్యుత్ షాక్ కి గురై 15 మూగజీవాలు మృత్యువాత చెందిన ఘటన శనివారం నాడు కొనిజర్ల మండలం గద్దలగూడెంలో చోటుచేసుకుంది. స్థానికులు, వెటర్నరీ వైద్యులు తెలిపిన



వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన బాలరాజు, చిన్న వెంకటప్ప అనే గొర్రెల కాపరులు, మేతకోసం మహబూబ్ నగర్ నుండి కొణిజర్ల మండలం, గద్దల గుండె పొలాల్లో గొర్రెలు మేపడం కోసం వచ్చారు. రోజుటలాగే శనివారం కూడా తమ గొర్రెలను మేపుకొని నీళ్ల కోసం సమీపంలో ఉన్న వాగు దగ్గరికి తీసుకెళ్లగా, అవి నీళ్ల తాగుతుండగా ఉన్నట్టుండి ఒక్కసారిగా విద్యుత్ షాక్ కి గురవడంతో 15 మూగజీవాలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. ఇట్టి విషయాన్ని బాధితులు, స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు, వెటర్నరీ వైద్యులకు సమాచారం అందించగా, వారు వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలు తెలుసుకొని, వాగులో వేసిన విద్యుత్ మోటారు వైరు వల్లనే షార్ట్ సర్క్యూట్ జరిగిందని నిర్ధారించినారు. అనంతరం స్థానిక మండల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ వైద్యులు నాగమణి ఆధ్వర్యంలో చనిపోయిన గొర్రెలకు పోస్టుమార్టం ఎగ్జామినేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చనిపోయిన గొర్రెల యజమానులు మాట్లాడుతూ గొర్రెలు మేపుకొని బతుకుదామనే ఆశతో పొట్ట చేతబట్టుకొని ఎక్కడో జిల్లాల దాటి ఈ ప్రాంతానికి వచ్చినా. కరెంటు షాక్ తో గొర్రెలు చనిపోవడంతో తీవ్ర వేదనతో కూడిన నష్టాన్ని చవి చూశామని కంతతడిపెట్టి, ఇట్టి గొర్రెల ప్రాణ నష్టానికి కారణమైన విద్యుత్ శాఖ, నుండి పరిహారం ఇప్పించేలా ప్రభుత్వం ఆదుకోవాలని కోరినారు.

# విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే రాగమయి

*తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త*

విద్య, వైద్య రంగాలకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాబోయే రెండేళ్ళలో అధిక ప్రాధాన్యత కల్పించనున్నట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మల్లారం గ్రామంలో ప్రధాన రోడ్డు పక్కన చెత్తా చెదారాన్ని కూలీలు తొలిగిస్తుండగా పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలతో పాటు ప్రాజెక్టులకు కూడా అధిక ప్రాధాన్యతనిస్తుందని 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా గ్రామపంచాయితీలకు నిధులు మంజూరు చేసి, పంచాయతీల అభివృద్ధికి కృషిచేస్తుందని గుర్తు చేశారు. గ్రామపంచాయితీలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే లక్ష్యంతో గ్రామపంచాయితీ ఎన్నికలు పూర్తయిన నెల రోజుల వ్యవధిలోనే గ్రామపంచాయితీల లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయిను సర్పంచ్, ఉప సర్పంచ్ యశోద గ్రామస్థులు సన్మానించగా మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు సతీమణి జ్యూట్ బ్యాగ్‌లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, కార్యదర్శి షేక్ సిద్దిఖ్ మియా, నాయకులు కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, ఎర్రి కృష్ణారావు, బెల్లంకొండ అంజయ్య, గోవిందు శ్రీను, భుక్యా అంజయ్య, మేడి సీతారాములు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.






# రాజారం గ్రామంలో విషాదం.

**ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి.**

*తిరుమలాయపాలెం, మార్చి 14(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలో తీవ్ర విషాదం చేటు చేసుకుంది. వారం రోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాజారం గ్రామానికి చెందిన మెట్టు వెంకన్న (55) ఈ నెల 8వ తారీకు రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు 13వ తేదీన శుక్రవారం అతని చిన్న కర్మ జరిపారు. అనంతరం ఆయన భార్య రాధా (50)కూడా గుండెపోటుతో తెల్లవారుజామున మృతిచెందినట్లు వారు తెలిపారు. ఒకే కుటుంబంలో ఇద్దరు పెద్దదిక్కులను కోల్పోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ సంఘటన గ్రామంలో ప్రతీ ఒక్కరిని కంటతడిపెట్టిస్తుంది.



# ఇస్లావత్ తండా సర్పంచ్ వార్డు సభ్యుడు పై దాడి.

**పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యుల సంతకాలు ఫ్రోజరీ చేస్తున్నాడని ఆరోపణలు...**

*తిరుమలాయపాలెం, మార్చి14(ప్రభాత వార్త)*

గ్రామపంచాయతీలో జరుగుతున్న పనుల వివరాలను నిధుల వినియోగంపై నిలదీసిన వార్డు సభ్యుడు పై మహిళ సర్పంచ్ దాడి చేసి తీవ్రంగా అవమానించిన సర్పంచ్ ని విధుల నుంచి తొలగించాలని వార్డు సభ్యుల డిమాండ్ వాటి సభ్యుడు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని ఇస్లావత్ తండాలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏర్పడ్డ పాలకవర్గంలో సర్పంచ్ తో పాటు మెజార్టీ వార్డు సభ్యులు వారి వైపు ఉన్నారని ఇష్టానుసారం బిల్లులు డ్రా చేసుకుంటూ గ్రామంలో పనులు నిర్వహించట్లేదని ఇస్లావత్ తండా నాలుగవ వార్డు సభ్యుడు ఇస్లావత్ రాజా ఆరోపిస్తున్నాడు. గ్రామంలో ప్రతినెల 17వ తారీకు గ్రామ సభ నిర్వహణలో భాగంగా పంచాయతీ కార్యదర్శి భూక్య సురేష్ నాయక్ తీర్మానంపై సంతకం చేయాలని తీర్మానం పంపించగా నిరాకరించాడు గ్రామపంచాయతీలో వార్డు సభ్యులు అంతా ఉండగా పనుల వివరాలను నిధుల వినియోగంపై సర్పంచ్ ఇస్లావత్ సునీతని పంచాయతీ కార్యదర్శి సురేష్ ను వివరాలు అడగగా నీకేంటి చెప్పేది అని సర్పంచ్ ఇస్లావత్ సునీత భర్త రవి వార్డు సభ్యుడు ఇస్లావత్ రాజూ పై భౌతిక దాడి చేసి బండ బూతులు తిట్టి అవమానించారని ఒక గౌరవప్రదమైన సర్పంచ్ పదవిలో ఉండి తోటి వార్డు సభ్యుడు పై దాడి చేయడం సరైన పద్ధతి కాదని, అంతేకాకుండా సర్పంచ్ భర్త అయినా రవి ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ పంచాయతీ పనులలో ప్రతి విషయంలో తాను కలుగజేసుకుంటూ పంచాయతీ అభివృద్ధికి అడ్డుపడుతున్నాడని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత సర్పంచ్ ని పదవి నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.



# పినపాక సర్పంచ్‌ను సన్మానించిన గ్రామస్థులు

*తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త*

గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తున్న పినపాక సర్పంచ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సమక్షంలో గ్రామస్థులు సన్మానించారు. గత రెండు నెలల నుండి గ్రామంలో అధ్వాన్నంగా రహదారులపై ప్రత్యేక దృష్టి సారించి, జేసీబిల ద్వారా శుభ్రం చేయిస్తున్నారని కొనియాడుతూ స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా గుర్రం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేయిస్తానని భరోసా ఇచ్చారు.



## బాధిత కుటుంబాలకు పొదెం వీరయ్య పరామర్శ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన పూనెం పోతయ్య కు చెందిన పూరిల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో ఆ కుటుంబం నిరాశ్రయులైంది ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య శనివారం మహాదేవపురం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్నిపరామర్శించారు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారుఅదేవిధంగా లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బైరెడ్డి రాంబాయ్ ఇటీవల మరణించడతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్నిమడకం ఐశ్వర్య చేతుల మీదుగా అందించారుభవిష్యత్తులో



పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ స్వామి కోడి చంటి సీనియర్ మహిళా నాయకురాలు మద్దికుమారి మడకం ఐశ్వర్య మద్ది సందీప్ రెడ్డి నూప సురేష్ సోడి రాంబాబు మడకం రామకృష్ణ తమ్మళ్ల వెంకటేశ్వర్లు వాసిరెడ్డి సాంబశివరావు కొల్లాపూడి వరుణ్ చిట్టిబాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## అనుమానస్పద వాహనాలు వస్తే సమాచారం ఇవ్వండి

**- బైక్ షోరూం, మెకానిక్ షాపుల వద్ద పోలీసుల సూచనలు**

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :



బైక్ షో రూమ్, మెకానిక్ షాపుల వద్దకు అనుమానస్పదంగా ద్విచక్ర వాహనాలు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని భద్రాచలం పట్టణ ఎస్సైలు స్వప్న, రామకృష్ణ, శ్యాం ప్రసాదులు సూచించారు. ఇటీవల కాలంలో వరుసగా ద్విచక్ర వాహనాల చోరీలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం పట్టణంలోని షోరూం, మెకానిక్ షాప్ ల వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు సంబంధిత షోరూం, మెకానిక్ షాపుల యజమానులతో మాట్లాడుతూ... వాహన నెంబర్ ప్లేట్లు లేనివి, సంబంధిత ఆధారాలు లేని వాహనాలు రిపేర్ కు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, లేనిచో మీ పై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో నున్న జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు వ్రాసి బయటకు వచ్చిన విద్యార్థులకు చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగ స్వామి ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు అలాగే మండలంలోని మిగతా పరీక్ష కేంద్రాల వద్ద పదో తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు ఆయన విలేకరులకు తెలిపారు నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం ద్వారా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం హర్షనీయమని పలువురు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు వెల్లడించారు.

## మొదటిరోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతం

**- ముగ్గురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని పదవ తరగతి



పరీక్షలు మొదటి రోజు శనివారం ప్రశాంతంగా జరిగాయి మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 444 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా అందులో ముగ్గురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు దుమ్ముగూడెం ఎంఈఓ నున్సం సమ్మయ్య తెలిపారు కొత్తపల్లి పరీక్ష కేంద్రాల్లో ఒకరు నరసాపురం పరీక్షా కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు ఆయన తెలిపారు ఇదిఇలా ఉండగా కొత్తపల్లి పరీక్ష కేంద్రాన్ని ఫ్లైయింగ్ స్క్వాడ్ సందర్శించి తనిఖీలు నిర్వహించారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**- కళ్యాణ లక్ష్మీ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి**

**చర్ల, మార్చి 14, (ప్రభాతవార్త):**

దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని ఇప్పటికే మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెలను ఆదివాసీ సాంప్రదాయాలకు అనుగుణంగా అభివృద్ధి చెయ్యడం జరిగిందని అన్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆయల అభివృద్ధికి నిధులు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలతోపాటు గ్రామీన ప్రాంతాలలో ఉండే ఆలయాల ధూపదీప నైవేద్యాలను నిధులు కేటాయిస్తుందని తెలిపారు. శనివారం లింగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమాలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎంఎల్ ఏ ఆశీర్వదించారు. అనంతరం స్థానిక రైతు వేదికలో జరిగిన కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు డిప్యూటీ తహసీల్దారు ముద్దరాజు పిసిసి సభ్యుడు నల్లపు దుర్గా ప్రసాద్ చీమలమర్రి మురళీ కృష్ణ లంకరాజు కొటేరు శ్రీనివాసరెడ్డి బ్రహ్మానందరెడ్డి ముమ్మనేని అరవింద్ గుండెపూడి సతీష్ విజయ్ కుమార్ నాయుడు మురళీ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పలరాజుకు పొదెం వీరయ్య ఘన నివాళి

**చర్ల ప్రభాతవార్త:** ఇటీవల చర్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలి అప్పలరాజు అకాల మరణం పొందిన విషయం



తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య శనివారం చర్ల లోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుమారులు నీలి ప్రసాద్, లయన్ నీలి ప్రకాష్ మరియు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అప్పలరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, శెట్టి సాంభశివరావు, జవ్వాది రవి, చీమకుర్తి భద్రం, సర్పంచ్ లు పూజారి సామ్రాజ్యం, గుగులోత్ మంగ, కాపుల కృష్ణ, ఏఎంసి చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, మెడిచర్ల కుమార్, నాయుడు, వరప్రసాద్, రాయుడు, గుండెపూడి భాస్కర్ రావు, పెద్ది రెడ్డి, పండు, రవికాంత్, నరేష్, శివ, భద్రాచలం సీనియర్ నాయకులు తమ్మల్ల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి సంభశివరావు , కొల్లాపూడి వరుణ్, చిట్టిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధనేతర సిబ్బంది నియామక జాబితా విడుదల

**- ఐటిడిఏ పిఓ బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఖమ్మం రీజియన్ లో గల గిరిజన ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాలలోని విద్యా సంవత్సరం 202526 నకు బోధనేతర సిబ్బంది (తాత్కాలిక ఉద్యోగులు(ఔట్ సోర్సింగ్) ఖాళీల నియామకం కొరకు ది.24112025 నుండి ది.10122025 వరకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను స్వీకరించటం జరిగినదని, వాటికి సంబంధిత తాత్కాలిక మెరిట్ జాబితాను విడుదల చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధనేతర సిబ్బంది ఔట్సోర్సింగ్ పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకున్న సిబ్బంది ది.16032026 నుండి ది.18032026 వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం, ఐటిడిఏ భద్రాచలం వద్ద నోటీస్ బోర్డులో ప్రదర్శితమై అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన అన్నారు. కావున ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఏమైనా అభ్యంతరములు ఉన్నట్లైతే ఆయా తేదీలలో ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం వద్ద కార్యాలయ పనివేళలో మాత్రమే సమర్పించగలరనీ, ఇట్టి విషయాన్ని ధరఖాస్తు చేసిన అభ్యర్థులు గమనించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు.

## ఆర్‌జెసి, సిఓఈ కళాశాల ప్రవేశాలకై దరఖాస్తు ఆహ్వానం

**- ఐటిడిఏ పిఓ బి.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :** 202627 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలో నడపబడుచున్న గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల( ఆర్ జె సి) మరియు ప్రతిభా కళాశాలలో( సి ఓ ఈ) ఇంటర్ ప్రథమ సంవత్సరములో ప్రవేశం పొందుటకు అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థుల నుండి మాత్రమే అంతర్జాలం(ఆన్లైన్ ) ద్వారా ధరఖాస్తులు కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి2026 లో పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోవు విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే తమ ధరఖాస్తులను ఈనెల 16 నుంచి ఏప్రిల్ 15 వరకు అంతర్జాలం(ఆన్లైన్) ద్వారా సమర్పించుకోవలసి ఉంటుందనీ ఆయన అన్నారు. ఇట్టి కళాశాలలో ప్రవేశము పొందుటకు కావలసిన పూర్తి సమాచారం కొరకు హెచ్టిటిపి :// టి జిఆర్‌జెసి. సిజిజి. జిఓవి. ఇన్/ మరియు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీజీటీ డబ్ల్యూగురుకులం .తెలంగాణ .జీవోవి.ఇన్ వెబ్ సైట్ నందు సందర్శించగలరనీ లేదా సమీపంలోని ఏదైనా గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయములను గాని సంప్రదించగలరనీ ఆయన అన్నారు. కావున గిరిజన విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోనగలరని ఆయన కోరారు. ఈ కళాశాలల యందు ప్రవేశం పొందిన విద్యార్థులకు అన్నీ ఉచిత సౌకర్యములతో పాటుగా ఐఐటీ /జీఈఈ /నీట్ /ఎంసెట్ /క్లాట్ ఎంసెట్ లలో సీట్లు పొందుటకు అవసరమైన ప్రత్యేక కోచింగ్ మరియు స్టడీ మెటీరియల్, ప్రత్యేక ప్రణాళికతో నిష్ణాతులైన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడుననీ ఆయన అన్నారు.

## నేడు గోదావరి నదిహారతిలో పాల్గొనండి

**- సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో దివ్య క్షేత్రం భద్రాచలంలో ప్రవహిస్తున్న పుణ్య గోదావరి నదికి శ్రీరామునికి బహు ప్రీతికరమైన ఏకాదశి నాడు గోదావరి నదీహారతి కార్యక్రమంతో పాటు గోదావరి స్నాన ఘట్టాల వద్ద మార్చి 15వ తేదీ ఏకాదశి ఆదివారం జరుగుతున్న ఈ పుణ్య కార్యం గోదావరి నదీ హారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు హైదరాబాద్ కు చెందిన శ్రీ వాగ్దేవి కళా సమితి అధ్యక్షులు నెల్లుట్ల శ్రవణ్ కుమార్ వారిచే నాదో పాసన సంగీత కచేరి నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు : కలెక్టర్ అంకిత్

**- వినియోగదారులు అపోహలు నమ్మవద్దు**
**- జిల్లాలో మొత్తం 4,69,075 గ్యాస్ కనెక్షన్లు**
**- గ్యాస్ సరఫరా ప్రక్రియకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం**

**కొత్తగూడెం, మార్చి 14 ప్రభాతవార్త:**
జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గ్యాస్ కొరత ఉందన్న వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఐడీఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పౌరసరఫరాలు, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు, వివిధ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎల్పీజీ సేల్స్ అధికారులు, జిల్లాలోని గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీల యజమానులతో గ్యాస్ సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గృహ వినియోగదారులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా జరుగుతోందన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు వంటి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట్ల అత్యవసర సేవల కోసం అవసరమైన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 26 గ్యాస్ పంపిణీ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అందులో హెచ్‌పీసీఎల్ - 14, బీపీసీఎల్ - 05, ఐఓసీఎల్ - 07 గ్యాస్ పంపిణీ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 4,69,075 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని వివరించారు. వాటిలో సింగిల్ సిలిండర్ కనెక్షన్లు - 2,41,175, డబుల్ సిలిండర్ కనెక్షన్లు - 98,868, దీపం కనెక్షన్లు - 53,405, సీఎస్ఆర్ కనెక్షన్లు - 2,465, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) కనెక్షన్లు - 73,162 ఉన్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ రీఫిల్ బుకింగ్‌కు 45 రోజుల వ్యవధి ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల వ్యవధి అనంతరం మాత్రమే రీఫిల్ బుకింగ్‌కు అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ విషయంపై గ్యాస్ వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు డెలివరీ అథెంటికేషన్ కోడ్ (డిఏసీ) వస్తుందని, ఆ కోడ్‌ను గ్యాస్ డెలివరీ ప్రతినిధికి తెలిపిన తరువాతే గ్యాస్ సిలిండర్ అందజేయబడుతుందని తెలిపారు గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట్ల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గ్యాస్ వినియోగాన్ని పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా హోటళ్లు, కమర్షియల్ సంస్థలు గృహ వినియోగానికి కేటాయించిన సబ్సిడీ సిలిండర్లను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. హోటళ్లు, కమర్షియల్ ప్రాంతాల్లో గ్యాస్ వినియోగం కోసం కమర్షియల్ సిలిండర్లు లేదా ఇతర ప్రత్యామ్నాయ




అవకాశాలను వినియోగించేలా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో డిస్ట్రిక్ట్ లెవెల్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్యాస్ సరఫరా ప్రక్రియను పర్యవేక్షి ంచేందుకు ప్రతి గ్యాస్ పంపిణీ కేంద్రం వద్ద అవసరమైతే ఒక విఆర్ఓ, ఒక కానిస్టేబుల్‌ను నియమించి గ్యాస్ డెలివరీలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. డీలర్లు ప్రతిరోజు గ్యాస్ నిల్వలు, బుకింగ్ స్థితి, డెలివరీ వివరాలు వంటి సమాచారాన్ని ప్రభుత్వానికి అందించాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణాను అరికట్టేందుకు, ప్రజలకు పారదర్శకంగా గ్యాస్ సిలిండర్లు అందేలా డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న వ్యాపారాలు చేసే వారికీ అవసరమైన 5కేజీ ల సిలెండర్ లను సప్లై చెయ్యాలన్నారు.ప్రతి వినియోగదారునికి అవసరమైన గ్యాస్ సిలిండర్లు సమయానికి అందేలా డిస్ట్రిబ్యూటర్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... గ్యాస్ సరఫరా ప్రక్రియ ప్రజలకు అంతరాయం లేకుండా కొనసాగేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్యాస్ సిలెండర్ల రవాణా సమయం లో జాగ్రత్తలు పాటించాలని, రోజువారీ గ్యాస్ సిలిండర్ల స్టాక్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్యాస్ గోదాముల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. అధికారుల తనిఖీల సమయంలో ఎవరైనా అడ్డంకులు కలిగించినా లేదా దాడులకు ప్రయత్నించినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు గ్యాస్ సరఫరా సంబంధిత ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని, ప్రతి వినియోగదారునికి సమయానికి గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి ్మ, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, పౌరసరఫరాల శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారె పై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు..

**- నిరంతరం ప్రజలమధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న ఏకైక ఎమ్మెల్యే జారె**
**- అశ్వారావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** నిరంతరం ప్రజలమధ్య ఉంటూ ప్రజా



సమస్యలపై పోరాడుతున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి అన్నారు. శనివారం చంద్రుగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫజల్ బక్షి, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, మాట్లాడుతూ.... ప్రజాసేవే పరమార్ధంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పనిచేస్తున్నారని. నిత్యం రెసిడెన్సి హాస్టల్స్, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, తనిఖీలు చేస్తూ కావాల్సిన వసతులను సమకూర్చడంతో పాటు, సమయపాలన పాటించని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ విద్యార్థుల పట్ల, రోగుల పట్ల, నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే పై కొంతమంది బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. ఈ రెండు సంవత్సరాల్లోనే నియోజకవర్గం అభివృద్ధి పదంలో ముందుకు పోతుందన్నారు. పాఠశాలలకు రెసిడెన్సి స్కూళ్లకు ఆసుపత్రులకు, అధిక నిధులు మంజూరు చేయించి అన్ని వసతులను సమకూరుస్తున్నారన్నారు. అలాగే గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వివో బిల్డింగ్స్, అంగన్వాడి కేంద్రాలు, ఏర్పాటు చేస్తూ అందరి ఆదరాభిమానాలు పొందడాన్ని చూసి ఓర్వలేక తప్పుడు అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకొని అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నల్లమోతు రమణ, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, చిన్నంశెట్టి మహేష్, బడుగు కృష్ణవేణి, వార్డు సభ్యులు బుంగ శ్రీను, పంతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక వర్గానికి మార్గదర్శకుడు కారల్ మార్క్స్

**- కూనంనేని**

**పాల్వంచ, మార్చి 14 ప్రభాతవార్త:**
ప్రపంచ కార్మిక వర్గానికి మార్గదర్శకుడు, మహాతత్వవేత్త కారల్ మార్క్స్ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ కూనంనేని సాంబశివరావు అన్నారు. మార్క్స్ 143వ జయంతిని శనివారం సుగుణ గార్డెన్స్లో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటనికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్క్స్ ప్రతిపాదించిన సమానత్వభావాలు శ్రమ జీవుల హక్కుల కోసం చేసిన సిద్ధాంత పోరాటం ప్రపంచ వ్యాప్తంగా కార్మిక ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. సమాజంలో అసమానతలను తొలగించి నమాన హక్కులు సాధించాలన్న లక్ష్యంతో ఆయన చేసిన కృషి ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని చెప్పారు. ప్రస్తుత కాలంలో కూడా మార్క్స్ ఆలోచనలు సమాజ మార్పుకు మార్గం చూపుతున్నాయని, కార్మికులు, రైతులు ఐఖ్యంగా పోరాడితేనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, బెజవాడ వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాలవిశ్వనాథం, కల్లూరివెంకటేశ్వరరావుతో పాటు, వాసిరెడ్డి మురళీ, సరెడ్డి పుల్లారెడ్డి, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత కెప్టెన్ బంజర సర్పంచ్ అచ్చమ్మ

**కామేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:;;**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో పారిశుధ్ధ్య పనులకు అధిక ప్రాధాన్య తను ఇస్తున్నట్లు కామేపల్లి మండలం కెప్టెన్ బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మెలిపారు. శనివారం పంచాయతీ పరిధి లోని గ్రామాల్లో మురుగు కాల్వలను శుభ్రపరచారు. రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్ర పరిచారు. పరిసరాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగిం చుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత అందరి



బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ స్తులు, మాజీ సర్పంచ్ అరెం రవి తదిత రులు పాల్గొన్నారు.

## స్కావెంజర్లకు వేతనాలు చెల్లించి ఆదుకోవాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విన్నవించిన టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపావట్ కిషన్**

**కామేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షే మ పాఠశాలల్లో పని చేస్తున్న స్కావెంజ ర్లకు వేతనాలను ప్రభుత్వం సత్వరమే చెల్లించి ఆదుకోవాలని టీజీ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపావట్ కిషన్‌కోరారు. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని స్కావెంజర్లతో కలిసి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. స్కావెంజర్లకు



రాష్ట్ర వ్యాప్తంగా జీతాలను ఇవ్వటం లేదని వారందరూ గిరిజనులు, నిరుపేదలు అన్నారు. గత రెండు సంవత్సరములుగా జీతాలు చెల్లించకపో వడంతో వారు నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. రాష్ట్ర క్యాబినెట్లో ఈ విషయాన్ని చర్చించి స్కావెంజర్లకు జీతాలను ఇప్పించవలసిం దిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

## ట్రంపుకు మోకరిల్లుతున్న మోడి

**- వామపక్ష పార్టీలు ఏకమై ముందుకు సాగాలి**

**- భారత దేశ చరిత్రలో ప్రస్తుతం చీకటి అధ్యాయం**

**- సిపిఐ జాతీయ కార్యదర్శి కే.రామకృష్ణ**



**కొత్తగూడెం, మార్చి 14 ప్రభాతవార్త:**
భారత దేశ చరిత్రలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులు చీకటి అధ్యాయమని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇష్టాను రీతిగా దేశాల మీద దాడులు చేస్తూ విచక్షణా రహితంగా పసి పిల్లలను సైతం చంపుతుంటే భారతదేశ ప్రధాని నరేంద్రమోడి కమీనం నోరు మెదపకుండా ట్రంప్ కు మోకరిల్లినట్లు వ్యవహరిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. పాల్వంచలోని సుగుణ గార్డెన్స్లో సిపిఐ తరుపున గెలిచిన ప్రజా ప్రతినిధులైన మునిసిపాల్ కార్పొరేటర్లు, సర్పంచ్, ఉప సర్పంచుల రాష్ట్ర వ్యాప్త శిక్షణా తరగతుల రెండో రోజు కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఇంధన కొనుగోళ్ల విషయంలో ట్రంప్ ఆంక్షలు విధిస్తుంటే మోడి మోనపాత్ర పోషించడం సరైంది కాదన్నారు. యుద్ధ కారణంగా ప్రాణాలు పోతున్నాయని, పసి పిల్లలు సమిదలు అవుతున్నారని, దీనిపై మోడి నోరు ఎందుకు మెదపరని ప్రశ్నించారు. అమెరిగా దురాఘతాలు పెరిగుతున్నప్పటికీ భారత ప్రధాని ట్రంప్ కు భయపడుతూ చేష్టలుడికి కూర్చున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నానాటీ పరిస్థితులు దిగజారిపోతున్నాయని, దీనిపై వామపక్ష లౌకిక శక్తులు ఐక్యమై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టుల సహకారం లేకుంటే ప్రభుత్వాలు మనుగడను కోల్పోతాయని, దేశంలో యూపిఏ 1 ప్రభుత్వం ఉన్నప్పుడు ఉపాధిహామీ, సమాచార హక్కు, అటవీ హక్కుల చట్టం రూపొందాయని, యుపిఏ 2 ప్రభుత్వం నుండి వామపక్షాలు వైదొలగినప్పువడు అన్నీ కుంభ కోణాలే చోటు చేసుకున్నాయన్నారు. తెలంగాణ గడ్డపై కమ్యూనిస్టులది త్యాగాల చరిత్ర అని, ఆ వీరోచిత చరిత్ర ఇప్పుడు కొత్తగూడెం నియోజకవర్గంలో పునరావృతం అవుతోందన్నారు. దేశ కమ్యూనిస్టు రాజకీయాల్లో కొత్తగూడెం నియోజకవర్గ విజయాలు ఆదర్శమని, ఎంఎల్ఏగా కూనంనేని సాంబశివరావు గెలిచిన నాటి నుండి గ్రామ పంచాయితీ ఎన్నికలతో పాటు కార్పొరేషన్ ఎన్నికల్లోనూ విజయపరంపర కొనసాగిందని, రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో ఇదే హవా కొనసాగాలన్నారు. జనవరి 18 ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఐ శతవసంత ఉత్సవ ముగింపు సభ కనీవినీ ఎరుగని రీతిలో జరిగిందని, దీంతో కమ్యూనిస్టుల ఖిల్లా ఖమ్మం ఎరుపు వర్ణంగా మారిందన్నారు. ఈ వేడుకకు పెద్ద ఎత్తున యువత హాజరయ్యారని, దీనితో కమ్యూనిస్టు పార్టీ పట్ల యువత ఆకర్షితులవుతున్నారని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ నుండి గెలిచిన వారిలో 90 శాతం యువతరం ఉందని, ఇది శుభ పరిణామం అన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన కమ్యూనిస్టులపై గురుతర బాధ్యత ఉందని, ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ విస్తరణకు పాటుపడాలని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా సుపరిపాలన అందించి ప్రజల్లో చెరగని ముద్ర వేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, సర్పంచ్ సృజన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వశ్య పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, బేజవాడ వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, కర్రి బిక్షవతి, అజయ్ సారధి, మూడ్ గణేష్ పాల్గొనగా మునిగడప పద్మ, ఉమా వాసిరెడ్డి మురళీ స్టీరింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు.




## ఘనంగా ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

- క్రీడలు మానసిక ప్రశాంతతకు దోహదం: రమేష్ రాథోడ్
- యువత క్రీడల వైపు రావాలి: బానోత్ వీరు నాయక్



**పాల్వంచ టౌన్, మార్చి 14,ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని జగ్గుతండాలో నవభారత్ ఏరియాలో నిర్వహిస్తున్న ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్కు బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్,గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ రాథోడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.టోర్నమెంట్ నిర్వాహకులు లావుడియా గణేష్,బానోత్ ప్రతాప్,గుగులోత్ సేవ్య,యన్ పర్షి, గుగులోత్ బాలు,భూక్యా రమేష్ ఆహ్వానం మేరకు వారు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ క్రీడలు మనిషికి మానసిక ప్రశాంతతను అందించడమే కాకుండా ఒత్తిడిని తట్టుకునే శక్తిని పెంచుతాయని తెలిపారు.యువత ఎక్కువగా క్రీడల వైపు ఆకర్షితులు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ యువసేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్,సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్,ఎల్హెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ కేశవ్,లావుడియా హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లకు సిఎస్ఆర్ సంస్థల సహకారం అవసరం

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, మార్చి 14 ప్రభాతవార్త:**
భద్రాచలంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్సా ర్) సంస్థల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయంలో వివిధ సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీసీ, నావా లిమిటెడ్, కేటీపీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సింగరేణి, టీజీ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు గతంలో అందించిన సహకారం, ఈ సంవత్స రం అందించనున్న సహాయంపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భద్రాచలంలో జరిగే శ్రీరామ నవమి వేడుకలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నదానం, వసతి, పారిశుధ్యం వంటి అవసరమైన సౌకర్యాలు మెరుగ్గా కల్పించేందుకు సి ఎస్ ఆర్ సంస్థలు తమవంతు సహకారం అందించాలని కోరారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈఓతో సంప్రదించి అవసరమైన ఏర్పాట్ల వివరాలను సేకరించాలని ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) సంజీవరావును ఆదేశించారు. ఆ అవసరాల మేరకు సి ఎస్ ఆర్ సంస్థల సహకారాన్ని సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, వివిధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్ద శస్త్రచికిత్స...

- మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం
- లక్షల ఖర్చయ్యే శస్త్రచికిత్స ప్రభుత్వ ఆసుపత్రిలోనే
- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలకు దగ్గరగా అత్యాధునిక వైద్యం..

**పాల్వంచ టౌన్,మర్చి 14(ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హె సి )లో కార్పొరేట్ ఆసుపత్రులకు సాటిగా మరోసారి మోకాలి కీళ్ల మార్పిడి (టోటల్ నీ రీప్లేస్మెంట్) శస్త్రచికిత్స ను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు.వరంగల్కు చెందిన ఐ.కవిత (52) గత మూడు సంవత్స రాలుగా ఎడమ మోకాలి తీవ్రమైన నొప్పితో బాధపడుతూ కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సంప్రదించగా, శస్త్రచికిత్స కు సుమారు రూ.1.5 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు.ఆర్థికంగా భరించే స్థోమత లేక చికిత్స పై ఆందోళన చెందిన ఆమెకు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంతకుముందు విజయవంతంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించిన విషయం తెలిసి అక్కడి ఆర్థోపెడిక్ నిపుణుడు డా.శైలేష్ కుమార్ను సంప్రదించారు.రోగి ఆర్థిక పరిస్థితిని గమనించిన డా.శైలేష్ కుమార్ వైద్య బృందం ప్రత్యేక చొరవతో శనివారం పాల్వంచ ( సి హె సి )లో సుమారు నాలుగు గంటల పాటు శ్రమించి ఎడమ మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స ను విజయవంతంగా పూర్తి చేశారు.సాధారణంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చయ్యే ఈ శస్త్రచికిత్స ను ప్రభుత్వ ఆసుపత్రిలోనే నిర్వహించడం విశేషంగా నిలిచింది.ఇదే పాల్వంచ ( సి హె సి )లో నిర్వహించిన రెండో మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స కావడం గమనార్హం.శస్త్రచికిత్స విజయవంతం కావడంతో రోగి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.తమకు ఈ ఆసుపత్రి శ్రీరామరక్షగా మారిందని వారు పేర్కొన్నారు.ఈ శస్త్రచికిత్స నిర్వహించిన బృందంలో ఆర్థోపెడిక్ వైద్యుడు డా.శైలేష్ కుమార్,అనస్థీషియా వైద్యుడు డా.రామ్ ప్రసాద్,ఆపరేషన్ థియేటర్ సిబ్బంది రేవతి, స్వర్ణలత, ఉమ,సర్ఫరాజ్, నర్సింహ,రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో "పది" పరీక్షలు ప్రారంభం...

**- 12,687 మంది హాజరు...**

**- 33 మంది గైర్హాజరు**

**- జిల్లాలో మొత్తం 99.74 శాతంగా నమోదు**

**- పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, మార్చి 14 ప్రభాతవార్త:**





జిల్లాలో నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం పాల్వంచ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల అభ్యుదయ పాఠశాల పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించబడుతున్నాయా అనే అంశాలను పరిశీలించి, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, ఫర్నిచర్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత బాలికల అభ్యుదయ పాఠశాలలో మొత్తం 210 మంది విద్యార్థులకు గాను 209 మంది హాజరుకాగా, ఒకరు గైహాజరయ్యారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 135 మంది విద్యార్థులకు గాను 131 మంది హాజరుకాగా, నలుగురు గైహాజరయ్యారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12,740 మంది విద్యార్థులు నమోదు కాగా, వారిలో 12,701 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 39 మంది విద్యార్థులు గైహాజరయ్యారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 12,720 మందికి గాను 12,687 మంది హాజరుకాగా, 33 మంది గైహాజరయ్యారు. అలాగే ప్రైవేట్ అభ్యర్థుల్లో 20 మందికి గాను 14 మంది హాజరుకాగా, 6 మంది గైహాజరయ్యారు. జిల్లాలో మొత్తం హాజరు శాతం 99.74 శాతంగా నమోదైంది. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 (బి) అమలులో ఉందని, అనుమతి లేని వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పరీక్షలు సజావుగా నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీలు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారంగా మారుతున్న గ్యాస్ సిలిండర్

## - కమర్షియల్‌తో పాటు డొమెస్టిక్‌కు నెలకొంటున్న కొరత

## - ఆన్లైన్ బుకింగ్ ఆలస్యం

మధిర మార్చి 14 ప్రభాతవార్త :

గ్యాస్ కంపెనీలపై వినియోగదారుల నుండి పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా పై పరోక్షంగా అవంతరాలు నెలకొంటున్న పరిస్థితి కొనసాగుతోంది. పశ్చిమ ఆసియా లో కొనసాగుతు యుద్ధం నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ తో పాటు నాచురల్ గ్యాస్ సరఫరాపై నిర్బంధం నెలకొనడంతో దేశవ్యాప్తంగా ఉన్న పెట్రోలియం గ్యాస్ కంపెనీలు తమ వద్ద ఉన్న పెట్రోలియం ఉత్పత్తులు వంటగ్యాస్ నిలువలపై స్పష్టమైన విధానాన్ని ప్రకటిస్తున్నప్పటికీ, యుద్ధ వాతావరణం ద్వారా నెలకొన్న పరిస్థితి ప్రభావం కొరతకు దారితీస్తుందన్న సంకేతాల నేపథ్యంలో వినియోగదారులు ముందస్తు బుకింగ్లపై దృష్టి సారించారు. దీంతో అప్రకటితంగా వస్తున్న డిమాండ్ మేరకు కంపెనీలు పరిస్థితిని చక్కదిద్చేందుకు సిలిండర్ల బుకింగ్ కాలాన్ని పెంచడం డొమెస్టిక్ సిలిండర్లపై ధరలను పెంపు చేయడం అలాగే కమర్షియల్ సిలిండర్లపై కూడా భారాన్ని మోపేందుకు సిద్ధపడటంతో గ్యాస్ సిలిండర్లు అందుబాటులోకి ఉండవన్న ఆలోచనలు అన్ని విధాలుగా ప్రజల్లో సందేహాలు సందిగ్ధత పరిస్థితులకు దారితీస్తున్నాయి. దీనికి తోడు కొంతమంది గ్యాస్ డీలర్లు గ్యాస్ బుకింగ్ చేసినప్పటికీ పది నుండి 15 రోజుల తర్వాత మాత్రమే సిలిండర్లు డెలివరీ చేస్తామని చెప్తుండడంతో సందేహాలకు బలం చేకూరేవిగా మారడం జరుగుతుంది. దీనికి తోడు గ్యాస్ కంపెనీలు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన నెంబర్ల కు ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ కనెక్ట్ కాకపోవడంతో సగటు వినియోగదారుల కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. సాంప్రదాయ వంట విధానాలకు దూరంగా గ్యాస్ సిలిండర్ పైనే ఆధారపడి కుటుంబాలు రోజువారి వంట వార్పు చేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్యాస్ సిలిండర్లు మార్కెట్లో లభ్యం కాకపోతే ప్రత్యామ్నాయ పరిస్థితులపై ఆధారపడెందుకు ఇబ్బందులు పడాల్సి న పరిస్థితి నెలకొంటుందని మహిళల నుండి ఆందోళన వ్యక్తం అవడం గమనించాల్సి న అంశం.

## - హోటల్ టిఫిన్ సెంటర్లలో సర్ చార్జీలు

యుద్ధ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో హోటల్లు రెస్టారెంట్లకు డొమెస్టిక్ సిలిండర్ల సరఫరా నిలిపివేయడంతో ప్రత్యామ్నాయ మార్గాల



ద్వారా నిర్వహిస్తున్న హోటల్లు టిఫిన్ సెంటర్లలో గతం కంటే అదనంగా పది రూపాయలు ప్రతి ప్లేటు టిఫిన్ కు పెంచడం మధిర పట్టణంలో కనిపిస్తుంది. అలాగే హోటల్లు రెస్టారెంట్లలో కూడా దీని ప్రభావంతో అదనపు వడ్డింపు లేదా క్వాంటిటీ తగ్గింపు తో వినియోగదారులకు పై భారం వేస్తున్న పరిస్థితి.

## - గృహ అవసరాల సిలిండర్‌లను వాణిజ్యం కోసం వాడితే చర్యలు

ప్రస్తుతం అప్రకటిత డిమాండ్తో గృహ అవసరాలకు సంబంధించి వినియోగదారులు ముందస్తు జాగ్రత్త చర్యలతో సిలిండర్లను బుకింగ్ చేసుకుంటున్న పరిస్థితి అనిచ్చితికి కారణంగా మారుతుంది. అయితే కొంతమంది గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్లను ఓటర్లు రెస్టారెంట్లలో వాడుతున్నారన్న సమాచారం పై విజిలెన్స్ పోలీస్ శాఖ కఠినమైన చర్యలు తీసుకుంటామంటూ ప్రకటనలు విడుదల చేయడం గమనించాల్సి న అంశం.

## - సిలిండర్ల జారీలో జాప్యం ఉండదు: డీలర్

గృహ అవసరాలకు సంబంధించి సిలిండర్ల సరఫరాకు జాప్యం ఉండదని హెచ్చి గ్యాస్ డీలర్ దోసపాటి కళ్యాణి తెలిపారు. అనవసరమైన ఆందోళనలను చెందాల్సి న అవసరం లేదని, నిర్ణీత గడువులో బుకింగ్ చేసుకున్న వారికి సిలిండర్లు అందిస్తామని ఆమె తెలిపారు.




# ఉద్యోగులు దాచుకున్న సొమ్మును విడుదల చేయాలి...

## - పిఆర్‌పిఎ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు

**చింతకాని ప్రభాతవార్త మార్చి 14:**



ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలని పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు కోరారు మండల పరిధిలోని నాగులవంచ లో పి ఆర్ పి ఎ ముఖ్యులు సమావేశం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వైవీ మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలని, ప్రతినెలా 700 కోట్ల రూపాయలు మంజూరు చేయటం సమస్యకు పరిష్కారం కాదని, ఆయన తెలిపారు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ , జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని ఆయన అన్నారు తక్షణమే ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేసి , పెన్షనర్స్ పడుతున్న ఆర్థిక బాధల నుంచి వెంటనే విముక్తి చెందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో మధుసూదన్ రెడ్డి , జి చంద్రశేఖర్ , నంజాల పుల్లయ్య, అంబటి శాంతయ్య, డి .శివ నారాయణ రెడ్డి ఏం. బాబురావు, తాత రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరక్ష ఆరోగ్య యాత్రను ప్రారంభించిన డాక్టర్ జీ వి

**బోనకల్, ప్రభాతవార్త :** ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యానికి మించిన ధనవంతుడు లేడు, మద్యం మానండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి, ప్యారాకాట్ విషపూరిత గడ్డి మందును కొట్టడం ఆపండి భూ సారాన్ని, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి అని ఖమ్మం లోని ప్రముఖ హాస్పిటల్ శ్రీరక్ష వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం బోనకల్ గ్రామంలో శ్రీ రక్షా ఆరోగ్య యాత్రను డాక్టర్ జి వి, బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండా, అఖిలపక్ష నాయకులతో కలసి ప్రారంభించారు. బోనకల్ గ్రామంలో అన్ని



వీధులు వెంట తిరుగుతూ నినాదాలు ఇచ్చారు.

# తీవ్ర మనోవేదనకు గురవుతున్న రిటైర్డ్ ఉద్యోగులు

## - పిఆర్‌పిఎ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జరిగిన పి ఆర్ పి ఎ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వైవీ మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలని, ప్రతినెలా 700 కోట్ల రూపాయలు మంజూరు చేయటం సమస్యకు పరిష్కారం కాదని, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ , జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక



ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు. తక్షణమే ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేసి , పెన్షనర్స్ పడుతున్న ఆర్థిక బాధల నుంచి వెంటనే విముక్తి చెందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, కె .గోపయ్య , డి .శివ నారాయణ రెడ్డి ఏం. బాబురావు, తాత రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి...

## - టెన్త్ విద్యార్థులకు పలు సూచనలు...

**చింతకాని ప్రభాతవార్త మార్చి 14:**

పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని అప్పుడే మంచి ఫలితాలు రాబట్టుకోవచ్చని శ్రీ గ్లోబల్ హై స్కూల్ ఫౌండర్ వినుకుల దివాకర్ రెడ్డి సూచించారుమండల పరిధిలోని నాగులవంచ హై స్కూల్ లో ప్రారంభమైన టెన్త్ వార్షిక పరీక్షల సందర్భంగా గ్రామ పెద్దల తో కలిసి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పుష్పాలు అందజేసి ‘ఆల్ ది బెస్ట్” చెబుతూ వారి విజయాన్ని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి పరీక్షలు రాయాలని మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు... ఈ కార్యక్రమంలో వంకాయలపాటి వెంకట లచ్చయ్య, వంకాయలపాటి త్రివేణి, వంకాయలపాటి శివ, సామినేని బాబురావు, తోటకూరి నాగేశ్వరరావు, అంబటి సైదేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ పంటల సర్వేను శర వేగంగా పూర్తి చేయాలి

## - ధనసరి పుల్లయ్య జిల్లా వ్యవసాయ అధికారి

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలో లక్ష్మీ మ్మపురం గ్రామంలో వాలంటీర్స్ నిర్వహిస్తున్న డిజిటల్ పంటల సర్వేను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో వాలంటీర్లకు డిజిటల్ పంటల సర్వే పై పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయిలో పంటల నమోదు ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలి. డిజిటల్ పంటల సర్వే ను ప్రక్రియను వ్యవసాయ విస్తరణ అధికారులు ఎప్పటి కప్పుడు క్షేత్ర స్థాయిలో వాలంటీర్లను పర్యవేక్షించాలి అని పేర్కొన్నారు. అదేవిధంగా మొక్కజొన్న పంటలో తీసుకోవలసిన తగు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల



వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ హుస్సే న్ సాహెబ్ పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బందికి ముగిసిన ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు



**కొత్తగూడెం, మార్చి 14 ప్రభాతవార్త:** సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలనుండి వచ్చిన 34 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరిగిన 38వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రెనింగ్ అధికారి యం. డి జాకీర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరిగినదని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ప్యాకల్టీని తీసుకోవడం జరిగినదని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షి ంచగలమని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు సెక్యూరిటీ సిబ్బందిచే నిత్యావసర సరుకులను వితరణ గావించారు. కోర్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన యం.పెద్దులు, డి.అజయ్ కు బహుమతి ప్రదానం చేసారు. ట్రెనింగ్ ఇన్‌స్పెక్టర్ డి. నారాయణ రెడ్డి వందనసమర్పణ చేసారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ మార్చి 16న చలో కలెక్టరేట్



**కొత్తగూడెం టౌన్, మార్చి 14 ప్రభాతవార్త:** కార్మికుల మెడకు ఉరితాళ్ళు గా మారిన నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని కోరుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మార్చి 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ యన్ సంజీవ్ పిలుపునిచ్చారు. రైటర్ బస్తీలో శనివారం 16 న చలో కలెక్టరేట్ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేసినారు ఈ సందర్భంగా కామ్రేడ్ సంజీవ్ మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని ఈ లేబర్ కోడ్ ల వలన కార్మికులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని తమ సాధించుకున్న హక్కులు మొత్తం కోల్పోతారని వారన్నారు. ఇప్పటికే కార్మికులు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పుడు నరేంద్ర మోడీ తీసుకువచ్చిన ఈ లేబర్ కోడ్ ల వలన ఇంకా జీవన ప్రమాణాలు తగ్గే అవకాశం ఉందని వారన్నారు. అసంఘటిత రంగంలో వచ్చిన కొత్త చట్టాల వలన కార్మికుడికి యజమానికి సంబంధం లేకుండా కార్మికుడే మొత్తం నేరస్తుడిగా చూపించే విధంగా ఉందని ఇలాంటి చట్టాల వలన కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఈ నూతన చట్టాలను రద్దు చేయాలని కూడా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా కమిటీ నాయకులు నాగలక్ష్మి ్మ కరుణ కృష్ణ నరసింహా సంధ్య రామకృష్ణ భగవాన్ శ్రీనివాస్ పద్మ హుస్సేన్ బి రమేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై యుద్ధానికి సమాజమంతా కలిసిరావాలి..

- యువతే లక్ష్యంగా మత్తు ముఠాలు
- కెఎల్ఆర్ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో అవగాహన
- డిసిసి ప్రెసిడెంట్ దేవి ప్రసన్న, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, డిఎస్పీ



**పాల్వంచ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త:** డ్రగ్స్ అనే సామాజిక మహమ్మారి యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకర పరిస్థితులు సృష్టిస్తోందని, దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కెఎల్ఆర్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ లో "పిల్లల భద్రత - డ్రగ్స్‌కు అడ్డుకట్ట" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత రంగారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు, దుష్ప్రభావాలు, వాటిని ఎలా అరికట్టాలనే అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షులు తోట దేవీ ప్రసన్న మాట్లాడుతూ.. యువతే దేశ భవిష్యత్తు అని, సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి విద్యార్థులదేనని అన్నారు. అయితే డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉన్నందున విద్యార్థులు వాటి నుంచి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా సమాచారం అందించవచ్చని, వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని చెప్పారు. డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టడంలో యువత, ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ నూకల సరిత రంగారావు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల వ్యాపారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ వంటి అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. చదువు, క్రీడలు, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అలాగే ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా, సమాచారం తెలిసినా వెంటనే ప్రభుత్వ హెల్ప్‌లైన్ 1908కు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారికి తగిన పారితోషిక ప్రోత్సాహకం ఇవ్వబడుతుందని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా 8712671111 వాట్సాప్ నెంబర్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఎల్ఆర్ కాలేజీ చైర్మన్ కె. నాగమణి, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత, పాల్వంచ సీఐ సతీష్ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కార్పొరేటర్లు సీరపు సుగుణ, భవిత, నరేష్, కొత్వాల విమలాదేవి, డి. మణి, బాలు నాయక్, పైడిపల్లి జయలక్ష్మి ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, ఐఎన్టీయూసి కొత్తగూడెం ఏరియా సెక్రటరీ రజాక్, రైల్వే బోర్డు కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంబాబు, కారుకొండ రామవరం ఉపసర్పంచ్ చావుల పురుషోత్తం, కాంగ్రెస్ నాయకులు పరమేష్ యాదవ్, చింతా నాగరాజు, లోగాని మురళి, బట్టు మురళి నాయక్, ఓలపల్లి రాంబాబు, ఎస్.కె. చాంద్, రాము నాయక్, బాలు, కిరణ్, రవి, చల్లగుండ్ల సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం చివరలో విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేసి, సమాజంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు తాము కూడా సహకరిస్తామని తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను జయప్రదం చేయండి

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా 9వ రోజు 36వ డివిజన్ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి ్మ మనోహర్ రావు నిర్వహించిన పారిశుధ్య అవగాహన ర్యాలీని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలా దేవి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాస రావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్యం, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు." ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లో ఉన్న వాటర్ ట్యాంక్ శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. ట్యాంక్ కింద పెరిగిన చెట్లను తొలగించి, ట్యాంక్‌లోని నీటిని పూర్తిగా తీసివేసి ట్యాంక్‌ను కడిగి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, డివిజన్ నాయకులు పట్టా వీరకుమార్, చంద్ర వీరయ్య, బండి రఘు, అమీరుద్దీన్, చంద్ర బుద్ధబాబు, పరుచూరి వెంకటేశ్వర రావు, మెట్టు వీరారెడ్డి, పరుచూరి అశోక్, సందు ప్రభాకర్, బండి నాగరాజు, కార్పొరేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల పరిరక్షణకు అవగాహన అత్యవసరం

**కొత్తగూడెం టౌన్, మార్చి 14 ప్రభాతవార్త:** వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదర శ్యామ్ కుమార్ అన్నారు. ఈనెల 15న జరుపుకునే 64వ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్లో వస్తువులు, సేవలు కొనుగోలు చేసే ప్రతి వ్యక్తి ఒక వినియోగదారుడేనని, వారికి నాణ్యమైన వస్తువులు పొందే హక్కుతో పాటు సరైన ధర, సరైన సమాచారం తెలుసుకునే హక్కు కూడా ఉందని అన్నారు. వినియోగదారుల హక్కులను రక్షి ంచేందుకు ప్రభుత్వం అనేక చట్టాలు, నిబంధనలు అమలు చేస్తోందని, అయినప్పటికీ వినియోగదారులు మోసపోకుండా ఉండాలంటే అవగాహన పెంపొందించుకోవడం అవసరమని సూచించారు. ఎవరైనా మోసపోయామని భావించినప్పుడు వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే వినియోగదారులు కొన్ని ముఖ్యమైన విషయాలను ఎప్పుడూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. వస్తువులు కొనుగోలు చేసే సమయంలో బిల్లు తప్పనిసరిగా తీసుకోవడం, ఉత్పత్తులపై తయారీ తేదీ, గడువు తేదీ (ఎక్స్పైరీ డేట్), ఎం.ఆర్.పి వంటి వివరాలను పరిశీలించడం అవసరమని అన్నారు. నకిలీ ఉత్పత్తులు, తక్కువ నాణ్యత కలిగిన వస్తువులపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ కొనుగోళ్ల సమయంలో కూడా విశ్వసనీయమైన వెబ్‌సైట్లు లేదా యాప్‌లను మాత్రమే ఉపయోగించాలని, తెలియని లింకులు లేదా ఆకర్షణీయమైన ఆఫర్లకు మోసపోవద్దని తెలిపారు.

# ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**- ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ**

**- అట్టహాసంగా సర్వజ్ఞ వార్షికోత్సవ వేడుకలు**



**ఖమ్మం విద్యా విభాగం మార్చి 14, ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చినప్పుడే సార్ధకత ఏర్పడుతుందని, తరగతి గది నుంచి తమ ప్రతిభ పాటవాలు అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. సర్వజ్ఞ విద్య సంస్థల వార్షికోత్సవ వేడుకలు మామిళ్లగూడెం వివిసి ఫంక్షన్ హాల్ లో శనివారం రాత్రి అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ... విద్యార్థి దశ చాలా కీలకమైనదని, ప్రతి అడుగు ఉజ్వల భవిష్యత్తు కోసం వెయ్యాలని, నేటి సమాజంలో సాంకేతిక విలువలు రామేపి తగ్గుతున్నాయని, సోషల్ మీడియా పెరిగిపోయిందని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా కూడా తమ లక్ష్యాన్ని మర్చిపోవద్దని తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పూనుకోలు నీరజ మాట్లాడుతూ.. సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకునే విధంగా విద్యార్థులు ఎదగాలని, చెడు మార్గాలకు వెళ్లకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సూచించారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్వజ్ఞ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.వి నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ లు తమ సందేశం ఇచ్చారు. విద్యార్థులు ఈ సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటపాటలతో ఈ వేడుకలు సభా ప్రాంగణం ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరక్ష ఆరోగ్య యాత్ర

**- గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమం**



**ఖమ్మం వైద్య విభాగం,మార్చి14(ప్రభాతవార్త):**

ప్రజల ప్రాణాలను హరించే గడ్డి మందు నిషేధించాలని శ్రీరక్ష ఆసుపత్రి డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఆరోగ్య యాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం ఖమ్మం జిల్లా బోనకల్, ముష్టికుంట్ల గ్రామాలలో విజయవంతంగా నిర్వహించారు . గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడం లక్ష ్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యాత్రలో భాగంగా గ్రామ ప్రజలకు మధుమేహం (డయాబెటిస్), రక్తపోటు (హైపర్‌టెన్షన్), కాలేయం (లివర్) మరియు మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధులపై ప్రత్యేక అవగాహన కల్పిస్తూ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు సైతం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రండోమ్ బ్లడ్ షుగర్, లివర్ ఫంక్షన్ టెస్ట్, రెనల్ ఫంక్షన్ టెస్ట్ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించడంతో ఈ యాత్ర మరింత బాధ్యత పెరిగిందని డాక్టర్ జి. వి అన్నారు. డాక్టర్ గొంగూర వెంకటేశ్వర్లు (జీ.వీ )నాయకత్వంలో, శ్రీరక్ష ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది గ్రామ వీధులలో పాదయాత్ర చేస్తూ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. యాత్రలో భాగంగా గ్రామాల్లో నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. యాత్రలో వినిపించిన ముఖ్యమైన ఆరోగ్య నినాదాలు ఆరోగ్యమైన కుటుంబమే నిజమైన సంప మద్యం కాకుండా నీరు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. మధుమేహం, రక్తపోటు పరీక్షలు తరచుగా చేయించుకోవాలని, కాలేయం, కిడ్నీలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. పరాక్వాట్ విషాన్ని నిషేధించాలి – ప్రాణాలను కాపాడాలి పంటలపై వాడే పరాక్వాట్ విషం చివరికి మన భోజన పాత్రలోకి వస్తుంది జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకుంటే అనేక తీవ్రమైన వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అలాగే పరాక్వాట్ వంటి ప్రమాదకరమైన విష రసాయనాల వల్ల కాలేయం, కిడ్నీలు, ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం కలుగుతుందని, అందువల్ల ప్రభుత్వం దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని పరాక్వాట్‌ను నిషేధించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. శ్రీరక్ష ఆసుపత్రి 100 గ్రామాల్లో ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తుందని తెలిపారు.

# ఆందోత్సవాలతో స్మార్ట్ కిడ్జ్ వార్షికోత్సవ సంబురం

**- విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం అభినందనీయం**

**- నగర మేయర్ పునుకొల్లు నీరజ**

**- అత్యాధునిక డిజిటల్ వెలుగుల్లో హోరెత్తిన విద్యార్థుల నృత్యాలు**

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 14, ప్రభాతవార్త:**



స్మార్ట్ కిడ్జ్ పాఠశాల 14వ వార్షికోత్సవం పాఠశాల మైదానంలో శనివారం అత్యాధునిక డిజిటల్ వెలుగుల్లో సంబురంగా జరిగింది. తొలుత విద్యార్థుల స్వాగత నృత్యంతో అతిథులను, తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించి అధ్యక్షఉపన్యాసం చేశారు. తమ పాఠశాల గత 14 సంవత్సరాలుగా విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతికం, సైన్స్ ఎక్స్పో , ఒలింపియాడ్ లు తదితర అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో తమ పాఠశాలకు ఎక్సలెన్సీ పురస్కారం లభించడం పాఠశాల పనితీరుకు దర్పణంగా నిలిచిందన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చి దిద్దుతున్నామన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్య అతిథి నగర మేయర్ పూనకొల్లు నీరజ మాట్లాడుతూ చిన్నారులను స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం అభినందనీయం అని పేర్కొన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. జాతీయ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలలో పాఠశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక బహుమతులను సొంతం చేసుకోవడం వారి ప్రతిభకు దర్పణంగా నిలిచిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుల్లో ఎదిగేందుకు స్మార్ట్ కిడ్జ్ పాఠశాలను ఎంపిక చేసుకోవడం హర్షనీయమన్నారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య గత సంవత్సర కాలంలో పాఠశాలలో జరిగిన కార్యక్రమాల వివరాలతో పాఠశాల నివేదికను సభలో సమర్పించారు. ఈ వార్షికోత్సవంలో మరో అతిథి స్థానిక కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు , పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హుషారుగా పాల్గొన్నారు. సభలో ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో , గ్రాడ్యుయేషన్ డే, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతి ప్రధానం చేశారు. సభానంతరం విద్యార్థులు ప్రదర్శించిన జానపద , సాంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలు, లఘు నాటికలు హోరెత్తించాయి. అఖండ, కంగువా, నరసింహ స్వామి అవతారం, సమ్మక్క సారక్క నృత్యం సబికులను మంత్రముగ్ధులను చేశాయి.







# పొదిల విజయలక్ష్మికి నివాళులు..

**ఖమ్మం అర్బన్, మార్చి14(ప్రభాతవార్త):**



జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ మాతృ వియోగం చెందారు .ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంలో నేడు జరిగిన పొదిల రవి కుమార్ తల్లి విజయలక్ష్మి ్మ అంతిమ యాత్రలో జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొదిల రవికుమార్ మాతృమూర్తి విజయలక్ష్మి ్మ శుక్రవారం మధ్యాహ్నం స్వర్గస్తులైనారు. అంతిమ యాత్రలో ఆత్మీయులు, పొదిల అభిమానులు నడుమ విశేషంగా కొనసాగింది. వారి భౌతికకాయానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ ఏం ఎల్ సి బాలసాని లక్ష్మీ ్మ నారాయణ, వడ్డేబోయిన నరసింహారావు, సాధు రమేష్ రెడ్డి, నాగండ్ల దీపక్ చౌదరి, శెట్టి రంగారావు, కొత్త సీతారాములు, కనిశెట్టి నర్సయ్య, కనకం జనార్దన్, పగడాల మంజుల, పునుకోలు రామబ్రహ్మం, పసుపులేటి దేవేందర్, సామినేని వెంకటయ్య, చందు జనార్దన్, ఆర్ జె సి కృష్ణ ,చెరుకూరి శేషగిరిరావు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, వై విక్రమ్, యర్రా శ్రీనివాస రావు, రాయల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి శ్రీదేవి, జబ్బార్, సి పి ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, వెంపటి సురేందర్, దండి శ్యామ్, జాబిశెట్టి శ్రీనివాస్ అన్ని పార్టీల నాయకులు హాజరయ్యారు.. వారిలో బచ్చు మధు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, భూక్యా శ్రీనివాస్, భట్టు పురుషోత్తం, మెరుగు రమణ, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, బైరెడ్డి వెంకట్రామ రెడ్డి, రాపర్తి శరత్, పి రామారావు, యర్రా అప్పారావు, మదూరీ పూర్ణ చందర్, సముద్రాల శ్రీనివాస్, బైరిశెట్టి శ్రీనివాస్, అల్లం శ్రీనివాస రెడ్డి, మదూరి ప్రసాద్, ,సీ హెచ్ విప్లవ కుమార్, మాటేటి రవి, నరాల నరేష్, దాసరి మధు, హారిక నాయుడు, చల్ల ప్రతిభ రెడ్డి, పసుపులేట్ దుర్గా, పసుపులేటి వెంకట్, ముదసాని ప్రతాప్ రెడ్డి, వడ్డేబోయిన శంకర్, రామిశెట్టి విజేత, వడ్డేబోయిన శ్రీనివాస్, సంపటి నరసింహారావు, నాళం సతీష్, కోనేటి నారాయణ, తిరుమలశెట్టి జయప్రకాశ్, కాసిన్నీ శ్రీనివాస్, బొమ్మిసెట్టి రమేష్, గోకుల్, రమేష్, వెన్న పండు, రామకృష్ణ, శిరీ నాయుడు , పాలకుర్తి నాగేశ్వరరావు , పగడాల కిషోర్ మరియు దొడ్డా రామారావు తదితరులు హాజరయ్యి నివాళులు అర్పించారు..కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు..

# భూఅక్రమదారుల అక్రమ ఆస్తులను గుర్తించిన ప్రత్యేక పోలీసు బృందాలు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

వెలుగుమట్ల భూఅక్రమదారులు నిందితులు వసూళ్లు చేసిన డబ్బును రాబట్టే చర్యల్లో భాగంగా ప్రత్యేక పోలీస్ బృందాలు చేపట్టిన దర్యాప్తులో బాధితుల నుంచి వసూళ్లు చేసిన డబ్బుతో నలుగురు నిందితులు కొనుగోలు చేసిన అక్రమ ఆస్తులను గుర్తించి అటాచ్మెంట్ కోసం చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా కొంతమంది నిందితులు బ్యాంక్ ఖాతాలో జరిగిన నగదు లావాదేవీలను గుర్తించిన పోలీస్ అధికారులు అకౌంట్ ఫ్రీజ్ కోసం బ్యాంక్ అధికారులకు లిఖిత పూర్వకంగాసిఫార్సు చేసినట్లు తెలిపారు. అదేవిదంగా ఇప్పటికే అరెస్ట్ అయిన నిందుతులను పోలీస్ కస్టడీ కోసం పోలీసులు కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. నిందితుల నుండి మరింత సమాచారం సేకరించే దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## పశువులకు గాలి కుంటు టీకాలు తప్పనిసరి

**- వైద్యురాలు ఉజ్వల**

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 14:** పశువులను గాలి కుంటు (ఎఫ్ఎండీ) వ్యాధి నుంచి రక్షి ంచేందుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని వెటర్నరీ వైద్యురాలు ఉజ్వల తెలిపారు. మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామంలో నిర్వహిస్తున్న గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పశువుల ఆరోగ్య పరిరక్షణలో టీకాల ప్రాముఖ్యతను వివరించారు. గాలి కుంటు వ్యాధి వ్యాప్తి చెందితే పశువులకు తీవ్ర నష్టం కలుగుతుందని, పాల ఉత్పత్తి కూడా



తగ్గిపోతుందని చెప్పారు. ప్రతి రైతు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించుకోవాలని సూచించారు.




## భద్రాద్రి సీతారామ కళ్యాణ ఉత్సవానికి తుళ్లూరికి ఆహ్వానం

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 14:**



మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో వైభవంగా ప్రతి సంవత్సరం జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాలకు రావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య కు భద్రాచలం రామాలయ బ్రాహ్మణులు, ఆలయ అధికారులు, సంప్రదాయబద్ధంగా శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను శనివారం అందజేశారు.

## అన్నదానం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14:**



మణుగూరు మండలం ముత్యాలనగర్ లోని బాలవెలుగు పాఠశాలలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మణుగూరు ఏరియా పీకేఓసి-2 గని కార్మికుడు తోట కిరణ్ కుమార్ తన మేనకోడలు జీ మహితా శ్రీ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా తోట కిరణ్ కుమార్, ఆయన సతీమణి నాగ సునీతలు చిన్నారులకు స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించి సహపంక్తి భోజనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నితీష్, తోటి కార్మికులు నాగరాజు, హరి, శివ, దిలీప్, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

**- గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యం విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే మా ధ్యేయం**

**- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 14:**



గిరిజన సంక్షేమ ప్రాథమిక మోడల్ స్కూల్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిమినీ ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అశ్వాపురం మండలం లోని బి.ఎస్ గుంపు గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక మోడల్ స్కూల్ లో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం వారి సహకారంతో రూ. 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. అలాగే .25 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మినీ ఆర్‌ఓ ప్లాంట్‌ను కూడా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో ముత్యాలరావు, ఈఈ మధుకర్, ఐటిడిఎ ఏఈ ప్రసాద్, పి మధు, జిపిఓ లక్ష్మణ్, మండల అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య, గాదకేశవ రెడ్డి, తుమ్మలచెరువు సర్పంచ్ ఎట్టి నరేష్, మనబోతులగూడెం సర్పంచ్ పోడియం పవన్, చాప ముత్తయ్య, ఊస అనిల్, లంకమల్ల కొండలరావు వేముల విజయ్, కోలా శశికాంత్, తోట విష్ణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవయవదానం.. అజరామరం

**- పుట్టెడు దుఃఖంలోనే ముందుకు వచ్చిన తల్లిదండ్రులు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 14;**



బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి అవయవాలను అతని తల్లిదండ్రులు అవయవదానం చేశారు మృతి చెందిన తర్వాత తన కుమారుడు మరికొంతమంది జీవితాల్లో వెలుగులు నింపుతాడనే భావంతో పుట్టెడు దుఃఖాన్ని దిగమింగి అవయవదానానికి అంగీకరించారు. వివరాలిలావున్నాయి. మొండికుంట గ్రామానికి చెందిన సంగు కిరణ్ కుమార్ స్థానికంగా ఎలక్ట్రికల్ పనులు చేస్తూ తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్నాడు. ఈనెల 11 వ తారీకున అస్వస్థతకు గురికావటంతో భద్రాచలం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రి కిమ్స్ కి తరలించగా ఒకేసారి బిపి పెరగడంతో మెదడు



నరాలు చిట్లాయని బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో అతని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ విషయం తెలుసుకున్న జీవన్ దాన్ ఫౌండేషన్ సిబ్బంది కిరణ్ అవయవాలను దానం చేసి మరి కొంతమందికి ప్రాణదానం చేయవచ్చని తల్లిదండ్రులకు వద్ద ప్రస్తావించడంతో అంతటి దుఃఖంలోనూ వారు అంగీకారం తెలిపారు దీంతో అతడి లివర్ను హైదరాబాదులోని కాంటినెంటల్ నానక్ రామ్ గూడా ఆసుపత్రికి తరలించి అక్కడ మరొకరికి అమర్చారు. కిరణ్ అవయవదానం అజరామురమని గ్రామ ప్రజలు స్థానికులు కీర్తించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదోవ తరగతి పరిక్షలు

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. చంద్రుగొండ, మండల లో రెండు పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. చంద్రుగొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 134 మంది విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ పాఠశాల అయ్యన్నపాలెంలో 140 మంది విద్యార్థులు, మంది, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో 117 మంది విద్యార్థులకు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. చంద్రుగొండ మండలంలో 276 మంది విద్యార్థులకు గాను 272 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా నలుగురు విద్యార్థులు ఆప్సెంట్ అయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి



ఇబ్బందులు తలెత్తకుండా మెడికల్ క్యాంపు, మినరల్ వాటర్, ఏర్పాటు చేశారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సైలు శివరామకృష్ణ, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసారు. పరీక్షా కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారీ సూరయ్య, పరిశీలించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 14;** మండలంల కేంద్రం లోని జామా మసీదులో నిర్వహించిన పవిత్ర రంజాన్ మాసం ఇఫ్తార్ విందులో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో సౌహార్దం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి బిక్ష్మయ్య, గాదె కేశవరెడ్డి, వూసా అనిల్ కుమార్, ఓరుగంటి రమేష్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, లంకమల్ల కొండలరావు, సర్పంచ్ బానోతు సదర్లాల్, ఉపసర్పంచ్ హర్షా నాయక్, సోడే వెంకటేశ్వర్లు, తెల్లం వీరభద్రం, ఎస్‌కే. ఖదీర్, గొల్లపల్లి నరేష్, తాటి రాంబాబు, రావులపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు: సర్పంచ్ రుక్మిణి

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చంద్రుగొండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభించినట్లు చంద్రుగొండ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ పేర్కొన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని



శనివారం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల ఎదురుగా జూలూరుపాడు రోడ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పెరుగుతున్న ఎండలకు అనుగుణంగా ప్రజలకు దాహార్తి తీర్చేవిధంగా పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టిందన్నారు. మండల కేంద్రానికి నిత్యం వందల సంఖ్యలో వివిధ పనుల మీద వచ్చే ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుంగ శ్రీను, సూర వెంకటేశ్వర్లు, పంతులు, పంచాయతీ కార్యదర్శి ఎల్ ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నల్లమోతు రమణ, గ్రామశాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, సారెపల్లి శేఖర్, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి , మండల యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, చాపలమడుగు మనోహర్, అన్వర్, టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, గిరిజన ఉపాధ్యాయుల సంఘం నాయకులు ఇస్లావత్ వీరన్న, పాల్గొన్నారు.

# మన ఇంటి అమ్మాయిలను కాపాడుకుందాం

- గర్భాశయ క్యాన్సర్‌పై అలారం!
- ప్రతి లక్ష మందిలో 11 మందికి గర్భాశయ క్యాన్సర్.. అవగాహన లేకపోతే ప్రమాదం!
- తల్లి - అక్క - చెల్లి ఆరోగ్యం ప్రమాదంలో.. ముందే పరీక్షలే రక్షణ!
- నిశ్శబ్దంగా దాడి చేస్తున్న గర్భాశయ క్యాన్సర్.. జాగ్రత్తగా ఉంటే జయమే!
- మన కుటుంబ మహిళల కోసం ఒక్క అడుగు.. గర్భాశయ క్యాన్సర్‌కు చెక్ పెట్టుదాం
- జి.ప్రియాంక ఎంబీబీఎస్ ఓబిసి గైనకాలజిస్ట్



**ఇల్లెందు మార్చి 14 ప్రభాతవార్త:** ఇంటి ఆడబిడ్డలు కుటుంబానికి ఆనందం, ఆప్యాయతల ప్రతిరూపం. అమ్మగా, అక్కగా, చెల్లిగా కుటుంబాన్ని నిలబెట్టే మహిళల ఆరోగ్యం ప్రతి ఇంటికీ అత్యంత విలువైనది. కానీ ఈ రోజుల్లో మహిళలను నిశ్శబ్దంగా ముప్పుతిప్పలు పెట్టిస్తున్న వ్యాధుల్లో గర్భాశయ క్యాన్సర్ ఒకటి అని ప్రముఖ వైద్యురాలు జి. ప్రియాంక ఎంబీబీఎస్ ఓబిసి, అన్నారు. వార్త ప్రతినిధితో వైద్యురాలు జి ప్రియాంక ఎంబీబీఎస్, ఓబీసీ మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధిని గుర్తించే పలు సూచనలను ఇస్తూ మాట్లాడారు.. గర్భాశయ క్యాన్సర్ పై మాట్లాడుతూఈ రోజుల్లో మహిళలను పీడిస్తున్న సమస్యల్లో బెస్ట్ కాన్సర్ తర్వాత అత్యధికంగా ఎదుర్కొంటున్న సమస్య గర్భాశయ కాన్సర్. మనదేశంలో ప్రతి లక్ష మందిలో 11.6 శాతం మహిళలు గర్భాశయ కాన్సర్ బారిన పడుతున్నారు.. ప్రతి లక్ష మంది మహిళల్లో 5.1 శాతం మృత్యువాతకు గురవుతున్నారు..కేంద్ర ప్రభుత్వం 2025 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో మహిళల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకోని హ్యూమన్ పపిల్లోమా వైరస్ టీకా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. మన రాష్ట్రంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ కింగ్ కోటి ఆసుపత్రి నుంచి ఈ టీకా కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.. ఇక ఈ టీకా కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 8వ తారీఖున మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ఆరోగ్య కేంద్రాలలో ప్రారంభమయింది.

## - టీకా ఎవరికి అవసరం?

హ్యూమన్ పపిల్లోమ వైరస్ లైంగిక సంపర్కం వల్ల సంక్రమించే వ్యాధి. హ్యూమన్ పపిల్లోమ వైరస్లు మొత్తం 200 రకాల వరకు ఉన్నాయి.. ఇందుకు గర్భాశయ కాన్సర్కు కారణ మయ్యేవి 6,11,16,18 రకానికి సంబంధించినవి. ఎక్కువ మంది మహిళలు ఈ వైరస్ బారిన పడి కేన్సర్ బాధితులుగా మారుతున్నారు.. ఈ కేన్సర్ను ఎదుర్కొంటున్న వారిలో పెళ్లిళ్ల అయిన మహిళలే అధికంగా ఉంటున్నారు.. ప్రారంభస్థాయిలోనే ఈ వైరస్ ను అరికట్టాలన్నది ప్రభుత్వ ఆశయం. అందుకే కేంద్ర ప్రభుత్వం 14. సరా దాటి 15 సం॥లోపు, అమ్మాయిలకు ఈ వాక్సిన్ ఇవ్వాలన్నది టార్కెట్గా నిర్ణయించు కున్నది. ఈ స్కీంలో బాగంగా 14 సం.నిండిన బాలికలకు గర్డాసిల్ 4 వాక్సిన్ను ఒక డోస్ ఇస్తారు. ఈ వాక్సిన్ అమ్మాయిల్లో వైరస్ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది. గర్భాశయ కేన్సర్ పట్ల మన సమాజంలో అవగాహన చాలా తక్కువ. సెక్స్లో పాల్గొన్నప్పుడు అధిక రక్త స్రావం, ఋతు క్రమంలో ఎక్కువ రోజులు రక్తస్రావం, ఆ సందర్భంగా ఋతు క్రమం రావడం, ఋతు క్రమంలో దుర్గంధం ఉండడం మొద లైనవి గర్భాశయ కాన్సర్కు ముందస్తు హెచ్చరికలు..

## - టీకా ఎక్కడ ఇస్తారు.?

ఈ నెల 8వ తారీఖు నుండి అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో, ఏరియా జిల్లా వైద్య ఆసుపత్రి కేంద్రాలో ఉదయం 10గం॥ నుండి మ 2 గం॥ వరకు 14 సరా నిండి 15 సరా దాటని అమ్మాయిలకు సింగల్ డోస్గా గర్డసిల్ 4 అనే వాక్సిన్ ఇస్తారు.. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో




పెట్టుకొని ప్రభుత్వం ఈ వాక్సిన్ను ఉచితంగా అందిస్తుంది. టీకా తీసుకోవాల్సిన అమ్మాయిల తల్లితండ్రులు యూవిన్ సైట్ ద్వారా అమ్మాయి పేరు రిజిస్టర్ చేసుకోవాలి. అమ్మాయిలకు టీకా వేయాలంటే తల్లితండ్రులు అంగీకారం తప్పనిసరి. గర్భంతో ఉన్న మహిళలు ఈ వాక్సిన్ వేసుకోరాదు. అనారోగ్య సమస్యలు, జ్వరంతో బాధపడుతున్న వారు కుదుట పడే వరకు అగడం మంచిది. గతంలో హెచ్.పి.వి. టీకా కాని తీసుకుని ఉంటే మళ్లి తీసుకోవాల్సిన అవసరం లేదు.

## - నేటి బాలికలే రేపటి మహిళలు..

కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే కుటుంబంలోని మహిళ ఆరోగ్యంగా ఉండాలి. ఎందరో మహిళలు హెచ్.పి.వి వైరస్ బారిన పడి ఆసుపత్రుల చుట్టు తిరుగుతూ ఆర్థికంగా నష్ట పోతున్నారు. గర్భాశయ కేన్సర్పై అవగాహన లేక ఎన్నో కుటుంబాలు ఆ ఇంటి తల్లులను కోల్పోతున్నాయి.. ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో 14 సం. నిండిన అందరు అమ్మాయిలకు వాక్సిన్ ఇవ్వడానికి పూనుకుంది. ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణంలో మన మందరం బాగస్వాములమవుదాం. మన ఇంటి అమ్మాయిలను కాపాడుకుందాం.

## నర్సరీలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ విద్యా చందన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 14:** 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మండల పరిధిలోని అనంతారం, గాంధీనగర్ గ్రామ పంచాయతీలతోపాటు నర్సరీలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన శనివారం సందర్శించారు. గ్రామాల్లో తీసుకుంటున్న పారిశుద్ధ్య చర్యల గురించి ఆరా తీశారు. నర్సరీల యాజమాన్య విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు, ఉద్యోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతారం, గాంధీనగర్ సర్పంచ్ లు, కొర్సా రమేష్, బానోతు మంగులాల్, ఎంపీఓ తులసిరామ్, ఎపిఓ రామారావు, కార్యదర్శులు శైలజ, లక్ష్మీ ్ర నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి, మేట్లు, వనసేవక్ లు



## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- మండల కేంద్రంలో నాయకులు భారీ ర్యాలీ
- చంద్రుగొండ క్రాస్ రోడ్ కూడలిలో జెండా ఆవిష్కరణ

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 14 : జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుశికళ రమేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రంలోని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై జనసేన నాయకులు, కార్యకర్తలు మేళతాళాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. చంద్రుగొండ క్రాస్ రోడ్ కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండలాల్లో పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో కార్యక్రమానికి ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. కులాలను కలిపే ఆలోచనా విధానం, మతాల ప్రస్తావన లేని రాజకీయం, భాషలను గౌరవించే సాంప్రదాయం, సంస్కృతులను



కాపాడే సమాజం, ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం, అవినీతి రాజకీయాలపై అలుపెరుగని పోరాటమే జనసేన పార్టీ సిద్ధాంతమని అన్నారు. ఈ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ పెద్దల ఆదేశానుసారం పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ జనసేనకులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చలమల విజయ్, పూరేటి జోగారావు, తాటికొండ చలపతి, మంద కమలాకర్, బాబురావు, వద్దే పవన్, గణప సాయి, రేపాల నవీన్, సారంగి మల్లికార్జున్, రేగుముడి పుల్లారావు, మద్దిబోయిన యల్లేశ్వరరావు, యాస రాకేష్, సాయి, తోట విజయ్ కుమార్, అప్పాల గిరిధర్, వద్దే గురు ప్రసాద్, అయినవెల్లి శ్యాంసుందర్ జన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పేదల సొంతింటి కల సాకారం

- ఇందిరమ్మ ఇంట్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య సందడి

ఇల్లందు, మార్చి 13, ప్రభాతవార్త:




ఇల్లందు నియోజకవర్గ పరిధిలో పేదల సొంతింటి కలలుసాకారమవుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో మరీదు రమాదేవిరాంబాబు దంపతులు నిర్మించుకున్న ఖిఇందిరమ్మ ఇళ్లఖి గృహప్రవేశం శుక్రవారం అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారుల ఆహ్వానం మేరకు ఇంట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మరీదు దంపతుల కుమార్తెలు పల్లవి గౌడ్, అలేఖ్య గౌడ్ ల పుష్పాలంకరణ (ఒడి బియ్యం) వేడుకకు హాజరై, చిన్నారులకు ఎమ్మెల్యే తన ఆశీర్వచనాలు అందజేశారు. ఒకే వేదికపై గృహప్రవేశం మరియు పిల్లల శుభకార్యం జరగడం, దానికి ఎమ్మెల్యే స్వయంగా విచ్చేయడంతో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక కౌన్సిలర్ రాధా కమల్ కోరి, రవిశంకర్, దొడ్డ బాబి, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, ఎనగంటి చిన్న శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అధికారిక యంత్రాంగం తరపున మున్సిపల్ కమిషనర్ గణేష్, హౌసింగ్ ఏఈ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వకంగా క్రీడలు ఆడాలి

**ఇల్లందు, మార్చి 14, ప్రభాతవార్త:** స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలను ఆడాలని ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు కోరారు. శుక్రవారం స్థానిక 24 ఏరియాలోని వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఇల్లందు ప్రెస్, కొత్తగూడెం ప్రెస్ మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను డీఎస్పీ వీక్షి ంచారు. మొదట టాస్ గెలిచిన కొత్తగూడెం ప్రెస్ జట్టు నిర్ణీత 15 ఓర్లలో 9 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఇల్లందు ప్రెస్ జట్టు 15 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 64 పరుగులు చేసింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, గెలిచినవారు గర్వపడవద్దని, ఓడిన వారు నిరుత్సాహ పడవద్దు అని సూచించారు. ఓటమి చెందిన వారు ఓటమి గల కారణాలను తెలుసుకొని మరల అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం విజయం సాధించిన కొత్తగూడెం ప్రెస్, రన్నర్ ఇల్లందు ప్రెస్ జట్లకు డిఎస్పి బహుమతులను అందజేశారు. అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ తోటకూరి శ్రావణ్, బెస్ట్ బౌలర్ తోటకూరి జయంత్, బెస్ట్ బ్యాట్స్ మెన్ మనోహార్ లకు డీఎస్పీ మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రెస్, కొత్తగూడెం ప్రెస్ సభ్యులు, రిపోర్టర్లు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రం వద్ద స్వల్ప వాగ్వాదం

దమ్మపేట, మార్చి 14 (ప్రభాతవార్త):

దమ్మపేటలోని పరీక్షా కేంద్రం వద్ద 10వ తరగతి బోర్డు పరీక్షలు ప్రారంభమైన శనివారం ఉదయం స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పరీక్ష జరుగుతుండగా



ఉదయం ఈ ఘటన జరిగింది. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యాలు సరిగ్గా ఉన్నాయో లేదో పర్య వేక్షి ంచేందుకు దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి అనంత్ పరీక్షా కేంద్రం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే.. ప్రధాన ద్వారం వద్ద బందోబస్తు విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి ఆయనను అడ్డుకున్నారు. తాను పంచాయతీ కార్యదర్శినని, లోపల నీటి వసతిని పరిశీలించేందుకు వెళ్తున్నానని అనంత్ తెలపగా, అందుకు గుర్తింపు కార్డు చూపించాలని కానిస్టేబుల్ కోరారు. నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రంలో ఏవైనా ఏర్పాట్లు ఉంటే ఉదయం 9.30 గంటలలోపే పూర్తి చేసుకోవాలని, సమయం దాటిన తర్వాత లోపలికి ఎవరినీ అనుమతించేది లేదని కానిస్టేబుల్ తేల్చిచెప్పారు. దీంతో స్వల్ప వాగ్వాదం జరిగింది.

## నర్సరీని సందర్శించిన ఎంపిడిఓ

దమ్మపేట, మార్చి 14 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నర్సరీల నిర్వహణ, పచ్చదనం పెంపుదలపై ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీ నర్సరీను ఎంపిడిఓ



రవీందర్ రెడ్డి శనివారం తనిఖీ చేసి సెక్రెటరీ, పంచాయతీ పాలక వర్గ సభ్యులకు సూచనలు చేశారు. వేసవి కాలం నర్సరీలలో మొక్కలు ఎండి పోయే ప్రమాదం ఉందని, మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీళ్లు పట్టించాలని అన్నారు. పూల మొక్కలు గులాబీ, మందార, తంగేడు పండ్ల మొక్కలు చింత, వాకాయ, పనస, మరియు గానుగ, మునగ మొదలగు మొక్కలను పెంచుతున్న నర్సరిలో జామ, సపోట మొక్కలను కూడా పెంచాలని పాలక వర్గ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, సెక్రటరీ బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ గొల్లపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఈనెల 17న ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నిక

### అభ్యర్థి లక్ష్మినారాయణ గెలుపుకై ప్రచారం

దమ్మపేట, మార్చి 14 (ప్రభాతవార్త):

ఈనెల 17వ తేదీన జరగబోయే ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక జరగనుంది. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీ నారాయణ పోటీ చేయుచుండగా ఆయన విజయాన్ని కాంక్షి స్తూ ఆయన తరఫున శనివారం దమ్మపేటలో జిల్లా ప్రెసిడెంట్ అయిన దారా రమేష్, పెండ్యాల భాస్కర్, దోసపాటి వెంకటేశ్వరరావులు ప్రచారం నిర్వహించారు. దమ్మపేట లో ఉన్న రాష్ట్ర మహాసభ ఓటర్లను కలుసుకొని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, వాసవి క్లబ్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, దమ్మపేట కాంగ్రెస్ మండల నాయకులు కక్కిరాల రమేష్, మండల ప్రెసిడెంట్ పసుమర్తి రామభద్రం, టౌన్ ప్రెసిడెంట్ దారా ప్రసాద్, వినోద్, ప్రదీప్, సాయిరాం పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం

అశ్వారావుపేట రూరల్, మార్చి 14 (ప్రభాతవార్త):

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను జనసేన నాయకురాలు ముయ్యబోయిన ఉమాదేవి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమ్మ సేవా సదన్ ఆశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా వాడ వాడల రెపరెపలాడుతుందన్నారు. పార్టీని బలోపేతం చేసి కార్యకర్తలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు వేముల కార్తీక్ సారథ్యంలో శర వేగంగా దూసుకుపోతుందని తెలిపారు. సభ్యత్వ లక్ష్య సాధనకు తమ వంతు సహకారాన్ని పూర్తి స్థాయిలో అందజేస్తామని



వివరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మల పోసి, రామకృష్ణ, పమిడి ప్రసాద్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట అర్బన్, మార్చి 14 (ప్రభాతవార్త):

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. !!శనివారం అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామపంచాయతీలలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆసుపాక, కన్నాయిగూడెం పంచాయతీల పరిధిలోని చెన్నాపురం గ్రామాలలో ఇటీవల నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపురం, కోయరంగాపురం, గుమ్మడవల్లి, బచ్చువారిగూడెం, తిరుమలకుంట, మామిళ్లవారిగూడెం, ఊట్లపల్లి గ్రామ పంచాయతీలలో నిర్మించబోయే సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. కన్నాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను పరిశీలించారు. వినాయకపురం గ్రామంలో చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ పరిసరాలలో నూతన ట్రాన్స్ ఫా!!ర్మర్ ప్రారంభిన



అనంతరం భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈక్రమంలో ఆలయ ప్రాంగణంలో మండల అధికారులతో మండల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ అప్పారావు, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ జూపల్లి రమేష్, ఎంపీఓ రామ కొండారెడ్డి, హౌసింగ్ ఏఈ మాధవన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండరెడ్లకు ఇందిరమ్మ పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, మార్చి 14 (ప్రభాతవార్త):

మండలంలోని పాతరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొండరెడ్డి గిరిజనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ పేద ప్రజలకు స్థిరమైన నివాస సౌకర్యం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా గిరిజనులు ఎదుర్కొంటున్న భూమి, ఇల్లు సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. గిరిజనులు అభివృద్ధి చెందాలని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు అందించాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కొండరెడ్డి గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గానికి చెందినవారని, వారికి నివాస భూమి కల్పించడం ద్వారా వారి జీవన స్థితిగతులు మెరుగుపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ నిర్మాణానికి అవసరమైన సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.






## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన తాటి

దమ్మపేట రూరల్ మార్చ్ 14 (ప్రభాతవార్త :

దమ్మపేట మండలం గడుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులను శనివారం బుర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య



వివరాలను అక్కడ ఉన్న వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలను, విద్యార్థులకు అందజేసే నిత్యవసర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి వారిని మీ కన్నబిడ్డ లాగా చూసుకోవాలని వార్డెన్ కు, మిడ్ డే మీల్స్ వర్కర్లకు సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 90 పాఠశాలలలో గత కొద్ది నెలలుగా 127 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం వందలాది మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, సంక్షేమ హాస్టళ్ల అధ్వాన పరిస్థితికి అద్దం పడుతుందని విమర్శించారు.అశ్వారావుపేట నియోజకవర్గంలో దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు, వారి ప్రాణాలు అంటే ఈ ప్రభుత్వానికి లెక్క లేకుండా పోతున్నాయని అన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, మార్చి 14 (ప్రభాతవార్త):

ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు పది పరీక్షలు వ్రాయాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విద్యార్థులతో పేర్కొన్నారు. శనివారం మండలంలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. చదువుపై నమ్మకం పెట్టుకుని ప్రశాంతంగా పరీక్ష రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు పరీక్షకు ఆలస్యంగా కాకుండా కనీసం అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. హడావుడిగా రావడం వల్ల టెన్షన్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పరీక్ష మొదలైన తర్వాత తొందర పడకుండా ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకుని సమాధానాలు రాయాలని సూచించారు. ఈ పరీక్షల సమయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు ధైర్యం చెప్పి ప్రోత్సహించాలని కోరారు. ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడానికి విద్యార్థులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






## ఆలయ నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుంది...

### డాక్టర్ కాపా చంద్రకళ

*వైరా టౌన్ మార్చి 14 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ నాలుగవ వార్డు పరిధిలోని రాజీవ్ నగర్‌లో ముత్యాలమ్మ తల్లి గుడి శంకుస్థాపన కార్యక్రమం భక్తి భావాలతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లి ఆలయం నిర్మాణం ప్రాంత ప్రజల ఐక్యతకు, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఆలయం నిర్మాణం ద్వారా ప్రాంతంలో ఆధ్యాత్మిక చైతన్యం మరింత పెరుగుతుందని, భక్తులు ప్రశాంతతతో ప్రార్థనలు చేసే పవిత్ర స్థలం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ, దేవాలయాలు సమాజంలో ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రజల సహకారంతో ముత్యాలమ్మ తల్లి ఆలయం నిర్మాణం త్వరగా పూర్తవాలని ఆకాంక్షి ంచారు.అలాగే ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో వైరా ప్రాంతం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, వేముల రత్నాకర్, వీరబాబు యాదవ్,రాజీవ్ నగర్ ప్రజాప్రతినిధులు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఆదర్శ కమ్యూనిస్టు చెరుకుమల్లి భారతమ్మ...

**భారతమ్మ సంస్మరణ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**

*కొణిజర్ల మార్చి 14ప్రభాత వార్త :*

మండల పరిధిలోని చిన్నమనగల గ్రామంలో సిపిఎం పార్టీ కొనిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల కుటుంబరావు తల్లి చెరుకుమల్లి భారతమ్మ ఇటీవల మరణించినారు.ఆమె దశదిన కార్యక్రమం శనివారం నాడు చిన్న మునగాలలో ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు హాజరై భారతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులఅర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరుకుమల్లి భారతమ్మ జీవితం పర్యంతం వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా ఉండి, కుటుంబాన్ని సైతం పార్టీ కొరకు పనిచేసేలా ముందుండి నడిపి,ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేసిన వ్యక్తి అని ఆమె లేని లోటు గ్రామానికి పార్టీకి తీరని లోటని తెలిపి, ఆమె సేవలను కొనియాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యారని అన్నారు ప్రభుత్వ పెద్దలు స్వార్థం మానుకొని ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించేందుకు ప్రయత్నం చేయాలని రైతంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని.. ఉపాధి హామీ పనులు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని. కూలి రైతాంగ కార్మిక సంఘాల సమస్యలు పరిష్కరించాలని ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొంతు రాంబాబు,మడుపల్లి గోపాలరావు,మెరుగు సత్యనారాయణ. జిల్లా నాయకులు. తాళ్లపల్లి కృష్ణ, మెరుగు రమణ,సుంకర సుధాకర్, పార్టీ మండల సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య,మధు విద్యాలయం కరస్పాండెంట్ మల్లెంపాటి వీరభద్రం,మహబూబాబాద్ జిల్లా ప్రజా పరిషత్ సీఈవో దొడ్డపనేని పురుషోత్తం,వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, గాలి వెంకటాద్రి,గుడిమెట్ల రజిత, అన్నారపు వెంకటేశ్వర్లు, మోత్కూరి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు తాతా సుధాకర్,గ్రామ సర్పంచ్ పూనాటి బాబూరావు,మాజీ సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, వైసీపీ జిల్లా నాయకులు మర్రి శ్రీనివాసరావు,గ్రామసీపీఎం కార్యదర్శి చింత నిప్పు నరసింహారావు, చెరుకుమల్లి పురుషోత్తం, రోషన్ బేగ్, తాత పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం 99 రోజులు కార్యక్రమంలో వైస్ చైర్మన్ కట్ల సంతోష్

*వైరా టౌన్ మార్చి 14 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డులో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ లో భాగంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ శనివారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంగారావు, జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తో కలిసి శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం 99 రోజులపాటు కొనసాగుతుంది,ఈ కార్యక్రమంలో పారిశుద్ధ సమస్యల,పరిష్కారం క్లీన్ అండ్ గ్రీన్ తో పాటు పెండింగ్ పనులు అన్ని పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది ప్రతి ఒక్కరు రాజకీయాలకు అతీతంగా 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ,,మార్కెట్ కార్యదర్శి మొషిన్ సుల్తానా,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట నర్సిరెడ్డి, పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు, మిట్టపల్లి రాఘవరావు, కంభంపాటి సత్యనారాయణ, ఏలూరి వీరయ్య ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐ వి నాగేశ్వరావు, నవీన్, ముదిగుండ్ల మహేష్, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## మద్దులపల్లి ముస్లింలకు ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ నాగమణి

*కామేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లోని ముస్లిం సోదరులకు రంజాన్ పం డుగ సందర్భంగా సర్పంచ్ పడిగ నాగమ ణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు రూ. 5000 ను ఆర్థిక సహాయంగా శనివారం అందజేశారు.పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా షేక్ యాకుబ్ పాషా కుటుంబానికి కూడా రంజాన్ సందర్భంగా రూ.5000 ను సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, మండల ఉపాధ్యక్షులు సామ మోహన్ రెడ్డి,వార్డు సభ్యులు జనాపాటి వీరన్న,ఇమ్మడి వెంకన్న,కనిగంటి గోపి, కాదనబోయిన వీరబాబు,కాట్రాల ఉష,వరస సీతారాములు, నల్లగంటి శ్రీను,ఈ.సురేష్,నిమ్మల సైదులు, కడారి సైదులు,ఎం.నాగయ్య,జక్కుల వెంకన్న, రసాల వెంకటేశ్వర్లు,బండ్ల పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పేరుపల్లి పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

*కారేపల్లి మార్చి 14ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం సింగరేణి మండలం పేరుపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ భానోత్ పద్మావతి వీరభద్రం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వై సురేష్ పర్యవేక్షణలో పారిశుధ్య పనులు ముమ్మ రంగా నిర్వహించారు. పేరుపల్లి ప్రధాన వీధుల్లో చెత్తాచెదారాన్ని తొలగించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సంక్షేమం కోసం ప్రభుత్వ నిర్వహిస్తున్న కార్యాచరణ ప్రణాళికను విజయవంతమయ్యేలా ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. నూతనంగా పైప్ లైన్ ఏర్పాటు సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం ఎమ్మెల్యే సహకారంతో నిధుల మంజూరి కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో నాలుగు ఉండగా ఒక్క కేంద్రానికి ఉన్నట్లు తెలిపారు మిగతా కేంద్రాలకు భవన నిర్మాణాలు పూర్తి కావాల్సింది అన్నారు. ప్రధానంగా పరిసరాల పరిశుభ్రత లో ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలు తమ ఇంటి నుండి వాడుకనీరు రహదారుల పైకి రాకుండా ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇళ్ల పరిసరాల్లో ఖాళీ స్థలాలు ఉంటే వాటిలో చెత్తాచెదారాన్ని సంబంధిత యజమానులే తొలగించాలన్నారు. లేకపోతే ఖాళీ స్థలాలను గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకొని ఫినిషింగ్ ఏర్పాటు చేస్తుందన్నారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా బోర్ల మరమ్మత్తులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. వేసవికాలంలో ప్రజలు నీటి ఎద్దడి ఎదుర్కోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెల పావని బానోతు వీరభద్రం ఎడవెల్లి వెంకట్ రెడ్డి బోళ్ళ రమేష్ అజ్మీర్ హేమ్లు కేలోత్ రాందాస్ ధారావత్ లక్ష్మణ్ అజ్మీర కవిత అజ్మీర విజయ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ముసలిమడుగు లో వీధి కుక్కల వేట యాభై కి పైగా పట్టివేత

*వైరా రూరల్ మార్చి 14 ప్రభాతవార్త*

వైరా మండలం ముసలిమడుగు గ్రామంలో గత కొన్ని రోజులుగా ప్రజలును భయభ్రాంతులను గురి చేస్తున్న వీధి కుక్కలు బెడద ఎట్టకేలకు తీరింది ఇటీవల బాలుడు పై కుక్కలు దాడి చేసి ఘటనను సీరియస్ గా తీసుకున్న గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది సర్పంచ్ నాగార్జున్ సర్వతో నిజామాబాద్ చెందిన బృందాన్ని రప్పించి శనివారం ఒక్కరోజే 50 కి పైగా కుక్కలను పట్టించటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు






# యువత సమాజ మార్పులో కీలక పాత్ర పోషించాలి...

**- నిబద్ధతతో పని చేసి సంఘాన్ని అభివృద్ధి చేయాలి..**

**- బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్..**

సత్తుపల్లి మార్చి 14 ప్రభాతవార్త:





యువత సమాజంలో గొప్ప మార్పులు తీసుకురావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.సత్తుపల్లి పట్టణంలోని వేంసూర్ రోడ్ లో గల జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు కోమటి తిరుమలరావు అధ్యక్షతన 5 మండలాల యువత తో శనివారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాజాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూయువత తలుచుకుంటే ఈ సమాజంలో దేన్నైనా సాధించే శక్తి మీకు ఉందని, కాబట్టి అటువంటి యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్య, ఉద్యోగ ,రాజకీయ, వ్యాపార రంగాల్లో తనదైన పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా బీసీ యువత బీసీల అణిచివేతను వ్యతిరేకిస్తూ న్యాయబద్ధమైన బీసీ హక్కులకై పోరాటాలు జరపాలని ఎన్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బీసీల రాజ్యాధికార ఉద్యమంలో యువత పాత్ర కీలకం కావాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పలువురికి నియామక పత్రాలు ఇచ్చిన శ్రీనివాస్.... నియోజకవర్గంలోని వివిధ మండలాల యువతకు బాధ్యతలు అప్పగించారు. సత్తుపల్లి పట్టణఅధ్యక్షులుగా వేముల వెంకటేశ్వరరావు, యువజన సంఘం వేంసూర్ మండల అధ్యక్షులుగా మిట్టపల్లి శ్రీనాథ్ భార్గవ్, యువజన సంఘం పెనుబల్లి మండల అధ్యక్షులుగా రాయల శ్రావణ్ కుమార్,యువజన సంఘం కల్లూరు అధ్యక్షులుగా కొండపల్లి మురళీకృష్ణ లకు జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, బీసీ సంఘం సీనియర్ నాయకులు డాక్టర్ ఎన్ పెద్దిరాజు, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి మరేశ్వరరావు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

కల్లూరు, మార్చి 14, ప్రభాతవార్త:



సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గల పడమటి లోకవరం గ్రామంలో లింగానబోయిన సొందూ దంపతుల నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణపు పెద్ద వెంకటేశ్వరరావు, వారి సతీమణి కళ్యాణపు కృష్ణకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి, పుచ్చకాయల శ్రీనివాస్, హరిక్రిష్ణ, బ్రదర్స్, కోలా నరసింహారావు, బస్విరెడ్డి, బెల్లంకొండ రామకృష్ణ, అద్దంకి వెంకటేశ్వరావు, అద్దంకి భాస్కరరావు, ఆళ్ల రాంబాబు, కోలా కృష్ణయ్య , లింగారావు, బాలకృష్ణ , పర్వత రవి, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ద్వారా ఆసుపత్రి కార్మికులకు వేతనాలు అందించాలి: ఏఐటీయూసీ

కల్లూరు, మార్చి 14, ప్రభాతవార్త:



కార్పొరేషన్ ద్వారా ఆసుపత్రి కార్మికులకు వేతనాలు అందించాలని మెడికల్ కాంట్రాక్ట్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేము రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శనివారం జరిగిన ఆసుపత్రి కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేతనాలను అందించాలని ఏజెన్సీ ల ద్వారా వేతనాలను అందించకుండా కార్పొరేషన్ ద్వారానే అందించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్మికులు శ్రమ దోపిడీకి గురువుతున్నారని అరకొర వేతనాలతో పొట్ట చేత పట్టుకొని తక్కువ వేతనాలతో కాలం గడుపుతున్నారని ప్రజలకు సేవలు అందించడమే కాకుండా ఆసుపత్రి స్వచ్ఛతకు చిహ్నంగా అండగా కార్మికులు నిలుస్తున్నారని పేర్కొన్నారు .సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని కార్మిక సంఘ నాయకులు వివరించారు. ప్రభుత్వ వైద్య రంగంలో ఏజెన్సీల విధానం ద్వారా వేతనాలు అందిస్తున్నారని దీనివలన ఏజెన్సీల కాంట్రాక్ట్ లు లబ్ధి పొందుతున్నారని దీని ద్వారా కాంటాక్ట్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నేరుగా కార్మికుల ఖాతాల ద్వారా వేతనాలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ వేతనాలను వెంటనే అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ నాయకులు దామాల దయాకర్ రావు ఆసుపత్రి కార్మిక సంఘ నాయకులు వంశీ ,కృష్ణ, సురేంద్ర, నాగమణి, సత్యవతి, రమాదేవి, కోటేశ్వరి, జాన్ బి, తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజు ప్రశాంతంగా పది పరీక్షలు

పెనుబల్లి, మార్చి 14, ప్రభాతవార్త:



పెనుబల్లి మండలంలో పది పరీక్ష లు తొలి రోజు ప్రశాంతంగా జరిగాయి. మండలం లో మొత్తం 754 విద్యార్థులు ఉన్నారు. ఏడు జిల్లా పరిషత్ లు, మోడల్, గురుకులాలు మూడు, కస్తూరిభా పాఠశాల లు ఉన్నాయి. మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. శనివారం జరిగిన పరీక్ష ల్లో ముగ్గురు హాజరు కాలేదని అధికారులు తెలిపారు. సమయం కంటే ముందే విద్యార్థులను పరీక్ష హాల్ లోకి అనుమతించారు. ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. కట్టుదిట్టమైన భద్రత తో పరీక్ష లు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి.

## కల్లూరు మున్సిపాలిటీ ప్రజా పాలనప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**- 4వ వార్డులో అభివృద్ధి పనులు పరిశీలన**

కల్లూరు, మార్చి 14, ప్రభాతవార్త:




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ పరిధి నాలుగో వార్డ్ లో నిర్వహించిన కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ సభ్యులు డా.మట్టా రాగమయి పాల్గొని, స్థానిక అభివృద్ధి పనులను పరిశీలించారు. ముఖ్యంగా వార్డులో జరుగుతున్న మార్గదర్శక పనులను స్వయంగా పరిశీలించి, అధికారులతో చర్చించారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో భాగంగా, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమం ద్వారా రోడ్లు, డ్రైనేజీ, వాటర్ సప్లై వంటి ముఖ్య పనులు పరిశీలించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంద ని ఈ ప్రణాళికా కార్యక్రమం ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరిస్తుంది అన్నారు. 4వ వార్డు పనులు అద్భుతంగా సాగుతున్నాయి అన్నారు.. మిగిలిన పనులు త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సూచనలను గమనించుకుని, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఎం రామ దుర్గారెడ్డి, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్స్ భూక్య రాంబాయి , కౌన్సిలర్ ఉబ్బన్న రాంబాబు, వార్డ్ ఆఫీసర్స్,స్థానిక నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

**గాంధీచౌక్ ,ప్రభాతవార్త ;** ఖమ్మం పట్టణం ,పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఖమ్మం నూతన బస్టాండ్ నుండి హైదరాబాద్, మియాపూర్ తదితర ప్రాంతాలకు ఏసీ రాజధాని నాన్‌స్టాప్ బస్సులు, సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు ప్రతి 45 నిమిషాలకు ఒక నాన్‌స్టాప్ ఏసీ రాజధాని బస్సు నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సురక్షి తమైన, సుఖవంతమైన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని ఆయన సూచించారు. టికెట్ రిజర్వేషన్ కోసం ఖమ్మం బస్ స్టేషన్‌లోని రిజర్వేషన్ కౌంటర్‌ను సంప్రదించవచ్చని, లేదా ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా టికెట్లు పొందవచ్చని ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కల్లూరు, మార్చి 14, ప్రభాతవార్త:



కల్లూరు మండల పరిధిలోని ఓబుల్ రావు బంజర గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ మాలోత్ అనురాధ నరసింహ ఆధ్వర్యంలో, సత్తుపల్లి ఎమ్మెల్యే,మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో గృహ నిర్మాణం చేసుకున్న భూక్యా లక్ష్మి,కేశ్య దంపతుల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎస్సై జి.సరిత, ఏఎంసి చైర్మన్ బాగం నీరజా చౌదరి, ముచ్చవరం సర్పంచ్ శీలం కోటమ్మ, జమలయ్య, మాలోత్ నరసింహ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

*నేలకొండపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*
పదవ తరగతి పరీక్షలు శనివారం నేలకొండపల్లి మండలం నందు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. స్థానిక సింగారెడ్డిపాలెం లోని ప్రభుత్వ



సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, చెరువుమాధారం ఉన్నత పాఠశాల, నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 425 మంది విద్యార్థులకు గాను 424 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. కేవలం ఒక విద్యార్థి మాత్రం పరీక్షకు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పర్యవేక్షి ంచారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాలను డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లారు. అర గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి వెళ్లారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రకారం పార్టీలు రిజర్వేషన్ కల్పించాలి

**మండల బీఎస్పీ ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్**

*నేలకొండపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*
ఎస్సీ వర్గీకరణ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు రిజర్వేషన్ లు కల్పించి రాబోయే ఎంపిటిసీ, జడ్పిటసీ ఎన్నికల్లో సమన్యాయం పాటిస్తూ



రిజర్వేషన్లు కేటాయించాలని నేలకొండపల్లి మండల బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. శనివారం నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొడ్డు బాబురావు మాట్లాడుతూ ఎంపిటిసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ ఉపకులాలతో పాటు మహిళలకు కూడా 33శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడే అన్ని వర్గాల ప్రజలకు సమాన రాజకీయ అవకాశం దక్కినట్టు అవుతుందని ఆయన చెప్పారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం..

*కూసుమంచి, మార్చి 14 (ప్రభాతవార్త) :*
పదవ తరగతి పరీక్షలు కూసుమంచి మండలంలో ప్రశాంతంగా



ప్రారంభమైనట్లు ఎంఈవో రాయల వీరస్వామి తెలిపారు. కూసుమంచి మండలంలో మొత్తం 493మంది విద్యార్థులకు మూడు కేంద్రాలలో కూడా ఒక్కరు గైర్హాజరు కాలేదని తెలిపారు. కూసుమంచిలో రెండు, నాయకన్ గూడెం నందు ఒక సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షి ంచారు. మొదటి రోజు కావడంతో అరగంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి వెళ్లారు.

## కామేపల్లి లో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

*కామేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.విద్యార్థులు నిర్ణీత సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు.కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 189 మంది విద్యార్థులు గాను 189 విద్యార్థులు హాజరయ్యారు. అదేవిధంగా ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 125 మంది విద్యార్థులు హాజరయ్యారు. తొలిరోజు నూటికి నూరు శాతం విద్యార్థు లు హాజరు కావడం జరిగింది.పరిశీల కులు పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరు తెన్నులను,విద్యార్థుల హాజరు,వేసవికాలం దృష్ట్యా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీ లించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై పి.శ్రీకాంత్ సారథ్యంలో పోలీసులు బందో బస్తు నిర్వహించారు..

## శుభ్రమైన విశ్వకర్మల స్మశాన వాటిక

*కామేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*
గత రెండు దశాబ్దాలుగా చెట్లు,పొదలతో నిండియున్న విశ్వకర్మల స్మశాన వాటిక ఎట్టకేలకు శనివారం శుభ్రమైంది.అందు కు సంబంధించిన వివరాల్లోకి వెళితే... కామేపల్లి, రామకృష్ణాపురం ఉమ్మడి గ్రామ



పంచాయతీలకు చెందిన విశ్వ కర్మల స్మశాన వాటిక స్థలంలో గత రెండు దశాబ్దాలుగా పిచ్చి చెట్లు నిండి ఉండి శవాలను దహనం చేసేందుకు సైతం వీలు లేకుండా ఉండటంతో అనేక ఇబ్బం దులు ఎదుర్కొన్నారు.ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి,పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పం దించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో స్మశానవాటికలో ఉన్న పిచ్చి మొ క్కలను తొలగించి శుభ్రపరిచారు.వెంటనే స్పందించి శుభ్రత కార్యక్రమం చేపట్టినం దుకు కామేపల్లి,రామకృష్ణాపురం, మండ ల పరిధిలోని విశ్వకర్మలు,అధికారులు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బుల్లి,ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి,వివిధ పార్టీల నేతలు అంతోటి అచ్చయ్య,అజ్మీర హరి నాయక్, అజ్మీర రాజు నాయక్,జల్లి రాము లు, అజ్మీర రవి,అజ్మీర శంకర్, బుజ్జి, ఏనూటి శ్రీనివాస్,అజ్మీర బాండో నాయక్, రామచందర్ ,ఆరుద్ర బ్రహ్మం,వెగ్గలం భాస్కర్,చారి,బైరోజు శ్రీనివాసచారి,కోటగిరి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ పి జి సిలిండర్లను గృహ అవసరాలకు తప్ప మరి ఏ విధమైన హోటల్స్ కు అనుమతి లేదు...

**ఏ సి పి ఎస్.ఎస్ పాణి హెచ్చరి**

*వైరా టౌన్ మార్చి 14 (ప్రభాతవార్త)*
ఇటీవల అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగవచ్చని ప్రభుత్వం భావించి, రాష్ట్రవ్యాప్తంగా గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్ల సరఫరాను సమర్థవంతంగా పర్యవేక్షి ంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది.గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్నిచోట్ల గృహ వినియోగానికి మాత్రమే కేటాయించిన ఎల్పిజి సిలిండర్లను వాణిజ్య అవసరాలకు (హోటళ్ళు, టిఫిన్ సెంటర్లు, క్యాటరింగ్ యూనిట్లు,ఇతర వ్యాపార సంస్థలు) ఉపయోగిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఈ విధమైన చర్యలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉండటమే కాకుండా, సాధారణ గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత ఏర్పడే పరిస్థితులను సృష్టిస్తాయి. అందువల్ల ప్రజలకు తెలియజేయడమైనది. గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్లు కేవలం ఇంటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి. వాణిజ్య అవసరాలకు గృహ సిలిండర్లను ఉపయోగించడం చట్ట విరుద్ధం. ఈ విధంగా గృహ సిలిండర్లను వాణిజ్య వినియోగానికి మళ్లించడం అత్యావశ్యక వస్తువుల చట్టం మరియు సంబంధిత నియంత్రణ ఆదేశాల ప్రకారం నేరం.ఇటువంటి అక్రమ వినియోగం, నిల్వ, రవాణా లేదా విక్రయం చేసిన వారిపై సిలిండర్లు స్వాధీనం చేసుకోవడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకోబడతాయి.వైరా డివిజన్ పరిధిలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్, రోడ్డు పక్కన ఉన్న ఆహార దుకాణాలు మరియు ఇతర వ్యాపార సంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడతాయి.అందువల్ల అన్ని వ్యాపార సంస్థలు అధికారికంగా అనుమతించిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వినియోగించాలి. ప్రజలు కూడా గృహ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గమనించినట్లయితే, సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నాము. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని పోలీసు వారు హెచ్చరిస్తున్నారు.






## శ్రీరాజగోపాలస్వామి దేవాలయంకు రూ.7 లక్షలు విలువగల వెండి కవచాలు, శంకు చక్రాలు అందజేత

*నేలకొండపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి గ్రామం లోని శ్రీరాజగోపాలస్వామి దేవాలయం లోని మూలవిరాట్ కు బాలపరివార్ కమిటీ అధ్యక్షులు గండికోట వెంకటలక్షి ్మ, సభ్యులు సుమారు రూ.7 లక్షలు విలువ గల రెండు



కేజీల 379 గ్రాములతో తయారు చేయించిన వెండి కవచాలు, శంకు చక్రాలు శనివారం దేవాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డికి శాలువా కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించి తెలుగు బుక్కు రికార్డ్ అందజేశారు. అనంతరం, వాసవి క్లబ్ వారు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ, ఉపసర్పంచ్ మద్దినేని మహేశ్వరరావు, శ్రీరాజగోపాలస్వామి దేవాలయ పాలక మండలి కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు, శ్రీ రాజగోపాల స్వామి దేవాలయ అర్చకులు యం. రామానుజచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించండి

*తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త*
అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించి, గ్యాస్ సరఫరాపై గందరగోళాన్ని తొలగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. శనివారం తల్లాడలో కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ శాఖ సమావేశంలో భారతి మాట్లాడుతూ అమెరికా పెట్రోల్ ఉత్పత్తులను తమ ఆధీనంలోకి తెచ్చుకోవడం కోసం ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య యుద్ధాన్ని సృష్టించిందని అన్నారు. అమెరికా ఊహించిన దానికి భిన్నంగా ఇరాన్ దాడిని ఎదుర్కొని వ్యూహాత్మక ప్రతి దాడి చేస్తుందన్నారు. ఇప్పటికైనా యుద్ధాన్ని ఆపేందుకు అమెరికాకు వ్యతిరేకంగా పనిచేసే భారత్ ప్రజలపై గ్యాస్, వ్యవసాయ దిగుమతులపై ప్రభావం పడకుండా ఇరాన్‌కు మద్దతు తెలపాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్,నన్నేసాహెబ్, కట్ట దుర్గారావు, మేడి భిక్షం, పారసాని వెంకటయ్య, చావ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏ పథకం అమలు చేయాలన్న కాంగ్రెస్‌కే సాధ్యం..

- ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్సే..
- ప్రజా ప్రభుత్వం తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమంలో

తుంబూరు దయాకర్ రెడ్డి



**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :** దేశంలోగానీ, రాష్ట్రంలో గానీ ఏ పథకం అమలు చేయాలన్న, ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించింది కూడా కాంగ్రెస్‌కే సాధ్యం అవుతుందని రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డు మసీదులో 32 వార్డులలో ముస్లిం సోదరులకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న తోఫా కిట్లను పంపిణీ చేశారు. తుంబూరు దయాకర్ రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ పోకబత్తిన అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి దివంగతనేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించిన విషయం ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఏ పథకం అమలు చేయాలి అన్న అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లనే అవుతుంది అని, రాబోయే రోజుల్లో ముస్లిం మైనారిటీ కి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి వక్క హామీ నేరవేరుస్తామని శ్రీనన్న భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంపటి ఉమా, బానోత్ దివ్య, బుర్ర మహేష్, కడవ నవీన్, బానోత్ ప్రసాద్, రాజ్యాంగ పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ,పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేషి రెడ్డి వెంపటి సురేష్, వెంపటి రవి,ఎండ్ హుస్సేన్,బానోత్ కిషోర్, హరి, రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 23వ డివిజన్లో రంజాన్ తోఫా, దుస్తులు పంపిణీ

- తెలంగాణ రాష్ట్ర హజ్ కమీటీ మాజి సభ్యులు,

బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ షేక్ మక్బుల్



**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త :** ముస్లిం సోదరులు పవిత్ర మాసంగా భావిస్తూ ఎంతో నిష్టగా నెల రోజులపాటు ఉపవాసం ఉంటూ జరుపుకునే రంజాన్ నెలను పురస్కరించుకొని ఖమ్మం నగరం 23 వ డివిజన్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర హజ్ కమీటీ మాజి సభ్యులు , బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ షేక్ మక్బూల్ రంజాన్ తోఫాతో పాటు దుస్తులు పంపిణీ చేశారు. కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది, పంపు ఆపరేటర్స్, ఎలక్ట్రీషియన్ తో పాటు నాలుగు డివిజన్ల జవాన్లకు పెద్ద సేమియా ప్యాకెట్, పంచదార, నెయ్యి, సేమియా తయారు చేసేందుకు కావలసిన సుగంధ ద్రవ్యాల ప్యాకెట్లతో పాటుగా ఆయన గుర్తుగా ఈద్ ముబారక్ 2026 తో షేక్ మక్బూల్ ప్రింట్ తో ఉన్న పింగాణి కప్పులను పంపిణీ చేశారు. అదేవిధంగా మహిళా సిబ్బందికి చీరలు, పురుషులకు దుస్తులు పంపిణీ చేసి డివిజన్లోని కార్యకర్తలు, ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం షేక్ మక్బూల్ మాట్లాడుతూ ముస్లింలు ఎంతో నిష్టగా భావిస్తూ నెల రోజులు ఉపవాసం ఉంటూ ఐదుసార్లు నమాజ్ ప్రార్ధన నిర్వహిస్తూ నిత్యం కురాన్ పఠనం చేస్తూ తరావీ నమాజ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నెలపాటు నిష్ఠతో చేయటం ఆరోగ్యంతో పాటు, ఆనందం కూడా కలుగుతుందన్నారు. రంజాన్ రోజున బంధువులు ఒకరిళ్లకు ఇంకొకరు వెళ్లి శుభా కాంక్షలు తెలుపుకుంటూ వారు చేసిన తీపి పదార్థాలు భుజించటం జరుగుతుందన్నారు. రంజాన్ మాసం ఆధ్యాత్మికతకు పవిత్రమైన మాసం ముస్లిం సోదరులకు అత్యంత ప్రాముఖ్యత కలిగినదనీ తెలిపారు. ఈ నెలలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాసం పాటిస్తూ అల్లాహ్‌కు ప్రార్థనలు చేస్తారనీ ఉపవాసం ద్వారా సహనం, నియమం మరియు ఆత్మ నియంత్రణ పెంపొందుతాయని విశ్వసిస్తారన్నారు. రంజాన్ నెలలో ముస్లింలు ప్రార్థనలు, ఖురాన్ పఠనం ,దాన ధర్మాలు ఎక్కువగా నిర్వహిస్తారనీ ముఖ్యంగా పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి ఆహారం అందించడం ఈ నెలలో ప్రత్యేకంగా చేస్తారన్నారు. రోజంతా ఉపవాసం అనంతరం సాయంత్రం ఇఫ్తార్ ద్వారా ఉపవాసాన్ని ముగించడం జరుగుతుందన్నారు.రంజాన్ మాసం మనుషులలో దయ, సహనం, దానం, సోదరభావం ,ఆధ్యాత్మికతను పెంపొందించే పవిత్ర కాలంగా భావించబడుతుందనీ ఈ నెల ముగింపులో జరుపుకునే ఈద్ పండుగ ముస్లిం సోదరుల ఆనందానికి ప్రతీకగా నిలుస్తుందనీ పేర్కొన్నారు. ఒక్క ముస్లింలే కాకుండా హిందువులు సైతం ఈ పండుగలో భాగం పంచుకోవడంతో హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనంగా ఈ పండుగ నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డీవిజన పెద్దలు షేక్.ఇస్మాయిల్, షేక్.లియాకత్ అలీ, గడ్డం లింగమూర్తి,ఢ.అజీజ్, 23వ డివిజన్ నాయకులు ఇలీయస్, కరిమూల, లాల, అజు, మునాఫ్ , షేక్.జామల్, ఫ్ర.జాకిర్, తీ.శ్రీనివాస్, ఖయుం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ సమస్యలు పరిష్కరించండి

- టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం మంత్రి
- పొంగులేటి, సమాచార శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ



**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం :** జర్నలిస్టుల అక్రిడేషన్ మంజూరు విషయంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, అక్రిడేషన్ల జీవో లో ఉన్న ఇబ్బందులు సవరించాలని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కి. శ్రీనివాస్ రెడ్డికి యూనియన్ నేతలు వినతి పత్రం అందజేసి సమస్యలు వివరించారు. శనివారం ఖమ్మం వచ్చిన మీడియా అకాడమీ చైర్మన్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే .రామనారాయణ తన నివాసంలో తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కు జర్నలిస్టులు, సంఘ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, కార్యదర్శి పి.మహేందర్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద తదితరులు శ్రీనివాస్ రెడ్డి సమస్యలను వివరించారు. ప్రధానమైన 8 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి సమాచార శాఖ కమిషనర్ తో చర్చించి జర్నలిస్టులకు ఇబ్బందులు లేకుండా అక్రిడేషన్లు మంజూరు చేస్తామని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, జిల్లా నాయకులు పసుపులేటి సత్యనారాయణ, ఏగినాటి మాధవరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

- బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని అ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పిలుపునిచ్చారు.శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో బి ఆర్ టీ యూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రైతుబజార్ అడ్డా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో పగడాల నాగరాజు మాట్లాడుతూ.. ఆటో కార్మికులు సమాజానికి కీలక సేవలు అందిస్తున్నారని, వారి సంక్షేమం కోసం కార్మిక సంఘాలు బలంగా ఉండాలని ఆయన అన్నారు. బీ ఆర్ టీ యూ ఆటో యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పని చేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆటో కార్మికులకు అనేక హామీలు ఇచ్చినా, ఇప్పటివరకు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పగడాల నాగరాజు విమర్శించారు. ఆటో కార్మికుల సంక్షేమం, భీమా, రుణ సదుపాయాలు, పార్కింగ్ స్థలాల వంటి సమస్యలపై సరైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.బీఆర్ ఎస్ పార్టీ ఎప్పటికీ కార్మికుల పక్షాన నిలబడుతుందని, ఆటో కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ఐక్యంగా పని చేస్తూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని పగడాల నాగరాజు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో.. జిల్లా నాయకులు ఎండివై పాషా, ,ఆటో యూనియన్ జిల్లా నాయకులు షేక్ సత్తార్ మియా, దడవాయి సంఘం అధ్యక్షులు కుమార్, ఆటో ట్యాలీ యూనియన్ అధ్యక్షులు స్వామి, జిల్లా నాయకులు షేక్ కలీం, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు జానీ భాయ్, రైతుబజార్ అడ్డా కమిటీ సభ్యులు తాటి వెంకటి (అధ్యక్షులు), అడ్డ వైస్ ప్రెసిడెంట్ పాషా, అడ్డ కార్యదర్శి జిలాని, జాయింట్ సెక్రటరీ నాని (నరేందర్), కోశాధికారి నాగరాజు, కమిటీ మెంబర్లు షరీఫ్ షేక్, షేక్ నన్నే, ఏ రవి, ఎండిదస్తగిరి మున్సిపాలిటీ అడ్డాప్రెసిడెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబయిన హజరత్ సయ్యద్ పీర్ గైబ్ షా వలీ దర్గా

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:



ఖమ్మం నగరం లో గల శుక్రవారపేట లోని అతి పురాతనమైన హజరత్ సయ్యద్ పీర్ గైబ్ షా వలీ దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబయింది. గత 34 సంవత్సరాలనుండి మత సామారస్యానికి ప్రతీకగా ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. యేటా రంజాన్ మాసం 25 రోజున ఉత్సవాలు నిర్వహిస్తుండగా, ఈ సారి ఆదివారము జరగనున్నాయి. ఆనవాయితీ ప్రకారం తరవీహ్ నమాజ్ అనంతరం తుమ్మలగడ్డలోని దర్గా సేవకులు తాజ్ బాబా ఇంటి వద్ద ప్రత్యేక ప్రార్ధనలు జరిపి, సంధల్, ఖందిల్, జండాలు, పంఖా ,ఖోడా ను ఊరేగింపుగా శుక్రవారపేట, రిక్కబజార్ సెంటర్, శివాలయం మీదుగా దర్గాలోనికి చేరుస్తారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ తాజ్ బాబా కోరారు..

## మా పంటను మేమే తీసుకుంటాం

### నష్టపరిహారం చెల్లింపులో తీవ్ర అన్యాయం

### చీమలపాడు బాధిత రైతుల ఆవేదం

కారేపల్లి మార్చి 14 (ప్రభాతవార్త)

సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం మాకు చెల్లించిన నష్టపరిహారంలో తీవ్ర అన్యాయం జరిగిందని మా భూముల్లో సాగుచేసిన సుబాబుల్ పంటను మేమే తీసుకుంటామని బాధిత రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. సింగరేణి మండలం రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలోని చీమలపాడు గ్రామ సమీపంలో రైతులు సాగుచేసిన సుబాబుల్ తోటను రైతులే శనివారం స్వయంగా తొలగిస్తున్నారు. ఈ క్రమంలో సమాచారం తెలుసుకున్న ఇరిగేషన్ డి ఈ కిషోర్ ఏఈ రంజిత్ కుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ రామస్వామిలు రైతులను అడ్డుకున్నారు.దీంతో ఇరు వర్గాల మధ్య వాదోపవాదాలు జరిగాయి.అయితే రైతులు మేము సాగు చేసిన సుబాబుల్ తోటను మేమే విక్రయిస్తామని తెలపడంతో అధికారులు అక్కడ నుండి వెళ్లిపోయారు. వివరాల్లోకెళ్తే చీమలపాడు చెందిన 36 మంది రైతులకు సంబంధించి 67 ఎకరాలకు పైగా సీతారామ ప్రాజెక్టు కాలవ త్రవ్వకాల్లో రైతుల వద్దనుండి భూమి సేకరించింది.ఆ భూముల్లో 36మంది రైతులు సుబాబుల్ తోట సాగు చేశారు . ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలలోఎకరాకు నాలుగు లక్షల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టామన్నారు. సాగు చేసిన భూమిలో డ్రిప్ తో పాటు ఎన్నో మౌలిక సదుపాయాలు సమకూర్చామన్నారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒసారి రెండున్నర లక్షల రూపాయలకు పైగా ఆదాయం వస్తుందని రైతులు తెలిపారు అయితే ప్రభుత్వం చెల్లించే ధరతో మాకు ఆర్థికంగా తీవ్ర నష్టం వస్తుందని పలువురు వాపోయారు. ఈ విషయమై ఎమ్మెల్యే తో పాటు జిల్లా అధికారులకు తెలియజేశామన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి భూమిని వదిలివేస్తామని అయితే మేము సాగు చేసిన సుబాబులను తోటలను మేమే విక్రయించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాటి వెంకటేశ్వర్లు పా టి రాంబాబు బచ్చలి వెంకటేశ్వర్లు గుజ్జర్లపూడి సైదులు ఎర్రిపోతు భద్రయ్య మాలోత్ స్వామి షేర్ వెంకటేశ్వర్లు పాటి రంగయ్య జి నాగభూషణం పాటి రామయ్య మాలోత్ బావ సింగ్ పాల్గొన్నారు.



## మండలంలో ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు.

### గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు

### .క్షుణంగా తనిఖీ చేసి కేంద్రంలోనికి పంపించిన సిబ్బంది.

ఏన్కూరు,మార్చి 14, (ప్రభాత వార్త :

పదో తరగతి పరీక్షలు మండలంలో ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి.శని వారం తొలి రోజు పరీక్ష కావడంతో విద్యార్థులతో పాటు..తల్లిదండ్రులు పిల్ల ల్ని తీసుకొని పరీక్ష కేంద్రాలకు వచ్చారు.తొలి రోజు కావడంతో పరీక్ష కేంద్రాల కు ఉదయం గం: 8:30 నిమిషాలకే విద్యార్థులు ఆయా కేంద్రాలకు చేరుకు న్నారు.గం:9:00 గంటలకు విద్యార్థిని..విద్యార్థులను క్షుణంగా సిబ్బంది త నిఖీ చేసి ఆయా పరీక్ష కేంద్రాలలోనికి పంపించారు.ఎటువంటి ఎల్క్ట్రానిక్ పరికరాలు లోపలికి



అనుమతించలేదు.పెన్..పెన్సిల్..రబ్బర్..హాల్ టికెట్ ను మాత్రమే పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించారు.విద్యార్థులు..తోటి విద్యార్థులు..తల్లిదండ్రులు..ఉపాధ్యాయులు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..తిమ్మారావుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..మొదటి రోజు లాంగ్వేజీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది.మూల పోచారం..ఎర్రబోడు తండా..తిమ్మారావు పేట..బురదరాఘవపురం..జన్నారం..ఏనుకూరు జిల్లాపరిషత్తు..బాలికల హై స్కూల్..తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాల..కస్తూరిబా గాంధీ బా లికల పాఠశాల..గుడ్ న్యూస్ పాఠశాలలకు చెందిన మొత్తం ఈ రెండుసెంట ర్లకు 274 మంది విద్యార్థిని..విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తొమ్మిది గదులను కేటాయించగా..186 మంది విద్యార్థిని..విద్యార్థులు పరీక్ష కు హాజరయ్యారు.అదే విధంగా తిమ్మారావుపేట గ్రామంలోని..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాలుగు గదులు కేటాయించగా..88 మంది విద్యార్థిని..విద్యార్థులు పరీక్షకు హాజరయ్యా రు.ఈ రెండు పరీక్ష కేంద్రాలకు సిట్టింగ్ స్క్వాడ్ లుగా వెంకన్న..చంద్ర ప్రకాష్ తనిఖీ చేశారు.15 మంది ఇన్వి జిలేటర్లు..చీఫ్ సూపరింటెండెంట్లుగా నాగరాజు..లక్ష్మ విధుల్లో పాల్గొన్నారు. డిపార్ట్ మెంట్ అధికారులుగా యం పుల్లయ్య..వేణు వ్యవహరించారు.విద్యా ర్థిని..విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.ఈ రెం డు పరీక్ష కేంద్రాలకు పేపర్ కస్టోడియన్ అధికారులుగా వాసవిదేవి..అసిస్టెంట్ కస్టోడియన్ లక్ష్మ పాల్గొన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయా పరీక్ష కేంద్రా ల వద్ద బందో బస్తు నిర్వహించారు.ఈ రెండు పరీక్ష కేంద్రాలను ఏన్కూరు ఎ స్ఐ నారబోయిన సంధ్య పరిశీలించారు.

# పేరుకే ఆమె సర్పంచ్.. పెత్తనం భర్తల చేతుల్లోనే!

### "సర్పంచ్ భర్తల రాజ్యం"పై తీవ్ర విమర్శలు

### గ్రామ పాలనలో మహిళల హక్కులు హరించబడుతున్నాయా..?

### వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆగ్రహం

### జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

కారేపల్లి, మార్చి 14, (ప్రభాతవార్త):

వైరా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ఒక విచిత్ర పరిస్థితి నెలకొన్నట్టు కనిపిస్తోంది. ప్రజల ఓట్లతో ఎన్నికై గ్రామ పాలన బాధ్యతలు చేపట్టిన మహిళా సర్పంచ్‌లు పేరుకే అధికారంలో ఉన్నప్పటికీ, వాస్తవానికి పంచాయతీ వ్యవహారాలు చాలా చోట్ల వారి భర్తల చేతుల్లోనే నడుస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారికంగా సర్పంచ్ పదవి మహిళలదైనా, నిర్ణయాలు తీసుకునేది మాత్రం భర్తలేనన్న విమర్శలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ విధానం కారణంగా అనేక గ్రామాల్లో మహిళలు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ ఉద్దేశ్యంతో అమలులో ఉన్న ఈ రిజర్వేషన్ విధానం వల్ల గ్రామ పాలనలో మహిళలకు ప్రాధాన్యం పెరగాల్సింది. వాస్తవ పరిస్థితి మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా మారిందని సామాజిక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.చాలా గ్రామాల్లో మహిళలు సర్పంచ్‌లుగా గెలిచినా, వారి స్థానంలో భర్తలే అన్ని వ్యవహారాలు చూసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లడం నుంచి అభివృద్ధి పనుల నిర్ణయాలు తీసుకోవడం వరకు అన్నింటిలోనూ కొందరు సర్పంచ్ భర్తలు చురుకుగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ సమావేశాలు, అధికారులతో చర్చలు, పనుల టెండర్లు, బిల్లుల ఆమోదం వంటి విషయాల్లో కూడా మహిళా సర్పంచ్‌ల స్థానంలో వారి భర్తలే ముందుకు రావడం తీవ్ర చర్చకు దారి తీస్తోంది.కొన్ని గ్రామాల్లో అయితే పరిస్థితి మరింత విచిత్రంగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. పంచాయతీ కార్యాలయంలో రోజువారీ కార్యక్రమాలు నిర్వహించేది సర్పంచ్ కాదు, ఆమె భర్తనే అని అంటున్నారు. అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు కూడా వారితో మాట్లాడేది భర్తలేనని, అధికారిక కార్యక్రమాలకు సైతం భార్య స్థానంలో భర్తలే హాజరవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు, గ్రామ పాలనకు పెద్ద దెబ్బగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు.మహిళలకు ఇచ్చిన అధికారాన్ని కొందరు భర్తలు వ్యక్తిగత పెత్తనంగా మార్చుకుంటున్నారని రాజకీయ వర్గాలు మండిపడుతున్నాయి. ప్రజలు ఓటు వేసింది మహిళకు అయినా, అధికారాన్ని వినియోగించేది మాత్రం భర్తలు కావడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. మహిళా సాధికారత పేరుతో వచ్చిన ఈ అవకాశం కొందరి చేతుల్లో కేవలం"బినామీ పాలన"గా మారిపోయిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ పరిస్థితులపై వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో సర్పంచ్‌ల స్థానంలో వారి భర్తలు పాల్గొనడం ఆయన దృష్టికి రావడంతో ఆయన అధికారులను తీవ్రంగా హెచ్చరించినట్టు సమాచారం. "సర్పంచ్ పదవి ఒక ప్రజాప్రతినిధి పదవి. ప్రజలు ఎన్నుకున్న వ్యక్తి మాత్రమే ఆ బాధ్యతలు నిర్వర్తించాలి. వారి స్థానంలో భర్తలు లేదా కుటుంబ సభ్యులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదు" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.మహిళలకు ఇచ్చిన అవకాశాన్ని కొందరు వ్యక్తులు తమ పెత్తనం కొనసాగించడానికి ఉపయోగించుకోవడం సరికాదని ఆయన హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు రాజకీయంగా ముందుకు రావడానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోంది. మహిళా రిజర్వేషన్ ద్వారా గ్రామ పాలనలో వారికి కీలక పాత్ర కల్పించాలనే ఉద్దేశం ఉన్నప్పటికీ, కొందరి స్వార్థపూరిత చర్యల వల్ల ఆ లక్ష్యం నెరవేరడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇకపై మహిళా సర్పంచ్‌లు స్వయంగా బాధ్యతలు చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, ఎవరు బినామీగా వ్యవహరించినా చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. గ్రామ పాలనలో మహిళలకు ఇచ్చిన అధికారాన్ని నిజంగా వారు వినియోగించుకుంటారా? లేక భర్తల పెత్తనం కొనసాగుతుందా? అన్న ప్రశ్న ఇప్పుడు ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం రాజకీయ వర్గాల్లో,



ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మహిళా సాధికారత లక్ష్యాన్ని బలహీనపరిచే ఈ పరిస్థితులను ప్రభుత్వం, అధికారులు ఎంత త్వరగా అరికడతారో చూడాల్సి ఉంది. లేకపోతే "పేరుకే సర్పంచ్ – అసలు అధికారాలు భర్తల చేతుల్లోనే" అనే విమర్శలు మరింతగా పెరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

కారేపల్లి మార్చి 14 (ప్రభాతవార్త)

పంచాయతీ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ అ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ గ్రామస్తులు శనివారం క్యాంపు కార్యాలయంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ను కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. పంచాయితీ శివారు గ్రామాల్లో అంతర్ రహదారులు డ్రైనేజీ ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ చిన్న గ్రామపంచాయతీ కావడంతో నిధులు తక్కువగా వస్తున్నాయని దీంతో ఆయా గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అంత రహదారులకు సీసీ నిర్మాణాలు తోపాటు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు ఇతర సమస్యలపై ఎమ్మెల్యేకు విన్నవించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తాన



న్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు సఫావట్.నాగులు, శివాజీ, రామ్ దాస్,రాములు, హర్ష,లక్ష్మ, వినయ్, చరణ్,వీరన్న, భీముడు,భార్గవ్, టి ప్రవీణ్ పాల్గొన్నారు.

## మాదారం అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

కారేపల్లి మార్చి 14 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మాదారం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రం నందు మాధరం మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరావు సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడీ పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారుపిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నంత స్థాయిలో రావాలని మంచి పౌష్టిక ఆహారం అందించాలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు కోరారు అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనంతమ్మ వార్డ్ మెంబర్లు అజ్మీర శారద అజ్మీర రజిని వాంకుడోత్ భారతి అజ్మీర బాలాజీ చాగంటి ప్రతిమ పాల్గొన్నారు.

